
ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి

5



శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు

జిల్లా వార్తలు

ఆదివారం 21 జూలై 2024

ఎన్ఎంసీ కమిషనర్‌గా సూర్యతేజ

- పార్వతీపురం ఐటీడీఏ పీవోగా జేసీ సేతుమాధవన్ బదిలీ



నూతన కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు(సిటీ), జూలై 20 : నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్‌గా 2020 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన మల్లవరపు సూర్యతేజను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ శనివారం ఉత్తర్వులు ఇచ్చారు. ప్రస్తుతం ఆయన ఏలూరు జిల్లా కేఆర్‌పురం (కర్నపురం) ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా పని చేస్తున్నారు. ఇక జాయింట్ కలెక్టర్‌గా పని చేస్తున్న సేతుమాధవన్‌ను పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా నియమించారు. కాగ నెల్లూరుకు ఎవరినీ జేసీగా నియమించలేదు. ఈ నెల 5న నెల్లూరు కమిషనర్ వికాస్‌మర్మత్‌ను కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థకు పీవోగా నియమించిన సంగతి తెలిసిందే.

మనోళ్లు వచ్చేశారు!

- ఎన్నికల విధుల కోసం పొరుగు జిల్లాలకు వెళ్లిన తహసీల్దార్లు వెనక్కి
- అనుకూల ప్రాంతాల కోసం సిఫారసు
- నేతల చుట్టూ ప్రదక్షిణలు

నెల్లూరు (హరనాథపురం), జూలై 20 : ఎన్నికల విధుల కోసం పొరుగు జిల్లాలకు బదిలీపై వెళ్లిన తహసీల్దార్లను వారి సొంత జిల్లాలకు కేటాయిస్తూ సీసీఎల్ఏ జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీపై వెళ్లిన వారు అక్కడ నుంచి రిలీవ్ అయి కలెక్టర్‌కు రిపోర్టు చేయనున్నారు. ఆ తర్వాత ఆ అధికారులకు మండలాలు, కలెక్టరేట్, డివిజన్ కార్యాలయాల్లో పోస్టింగ్ ఇవ్వనున్నారు. అయితే వారిని సొంత రెవెన్యూ డివిజన్లలో మాత్రం పోస్టింగ్ ఇవ్వొద్దని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ ఏడాది జనవరి 31న జిల్లాలోని 42 మంది తహసీల్దార్లు జోన్-3 పరిధిలోని గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు బదిలీ అయ్యారు. ఎన్నికల కోడ్ జూన్ 6న ముగిసింది. అయితే ఎన్నికల కమిషన్ నుంచి ఆదేశాలు రాకపోవటంతో వారిని సొంత జిల్లాలకు పంపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. ఈ విషయమై తహసీల్దార్లతోపాటు ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నేతలు కూడా రాష్ట్ర ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు అందచేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగీకరించి ఆదేశాలు ఇవ్వటంతో శనివారం సీసీఎల్ఏ ఉత్తర్వులు జారీచేశారు. దీంతో ఇతర జిల్లాలకు వెళ్లిన 42 మంది తహసీల్దార్లు శనివారం ఆయా జిల్లాల్లో రిలీవ్ అయ్యారు.

● అనుకూల పోస్టింగ్ కోసం..

బదిలీపై తిరిగి సొంత జిల్లాకు వస్తున్న తహసీల్దార్లకు గతంలో పనిచేసిన డివి జన్లలో పోస్టింగ్ ఇవ్వరు. దీంతో వారంతా రాజకీయ నేతలను ఆశ్రయించి అనుకూల ప్రదేశాల కోసం సిఫారసు చేయించుకుంటున్నట్లు తెలిసింది. ఈ సిఫారసులు, పరిశీలన అనంతరం నాలుగైదు రోజుల్లో తహసీల్దార్లకు పోస్టింగ్ ఇచ్చే అవకాశం ఉంది.

'నామినేటెడ్' హుషారు!

- ఆగస్టులో పోస్టుల భర్తీకి కసరత్తు
- అర్హుల జాబితా కోరిన టీడీపీ అధిష్ఠానం

సాధ్యమైనంత వేగంగా నామినేటెడ్ పోస్టులు భర్తీకి కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. కొద్ది రోజుల్లోనే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయనున్నట్లు జిల్లా నాయకత్వానికి సంకేతాలు అందాయి. ఆగస్టులో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని నామినేటెడ్ పోస్టులన్నీ భర్తీ చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం

నెల్లూరు (ఆంధ్రజ్యోతి) : 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఆలస్యం చేసింది. అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్ల తరువాత కొన్ని కీలక పోస్టులను భర్తీ చేయగా, 2019 ఎన్నికలకు ముందు భర్తీ చేసిన పోస్టులు చాలా ఉన్నాయి. దీంతో ముఖ్య నాయకులు తీవ్ర నిరాశ నిస్పృహకు గురయ్యారు. ఆ ప్రభావం 2019 ఎన్నికలల్లో కనిపించింది. ఆ తప్పిదాన్ని మరోసారి చేయకూడదని నిర్ణయించుకున్న కూటమి ప్రభుత్వం సాధ్యమైనంత వేగంగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించుకుంది. వెంటనే పోస్టుల భర్తీ చేపడితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీకి పనిచేసిన చాలా మంది నాయకులకు న్యాయం చేసినట్లు అవుతుందని టీడీపీ అధిష్ఠానం భావిస్తోంది. ఈ క్రమంలో ఆగస్టులో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని, అర్హులైన నాయకుల జాబితాను అధిష్ఠానానికి పంపాలని జిల్లా నాయకులకు సంకేతాలు అందాయి. దీంతో జిల్లాలో నామినేటెడ్ పోస్టుల సందడి నెలకొంది.

● జిల్లాకు సముచిత న్యాయం

ఎన్నికల్లో మొత్తం స్థానాల్లో విజయం సాధించిపెట్టిన ఉమ్మడి జిల్లాకు నామినేటెడ్ పోస్టుల్లో సముచిత న్యాయం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. కొందరు నాయకులకు రాష్ట్ర కార్పొరేషన్ పదవులు దక్కే అవకాశం ఉన్నట్లు సమాచారం. నుడా, డీసీసీబీ, సీడీఎంఎస్ వంటి కీలకమైన పదవులతోపాటు ముఖ్యమైన ఆలయాల పాలకమండళ్లలో నాయకులను కొలువుదీర్చనున్నారు. అలాగే వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యమైన కుల కార్పొరేషన్లకు కూటమి ప్రభుత్వం కొత్త జీవం పోయనున్నట్లు సమాచారం. బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల పాలకమండళ్లు కూడా కీలకం కానున్నాయి. వీటి భర్తీ ద్వారా వెనుకబడిన వర్గాలకు చెందిన నాయకులకు సముచిత స్థానం కల్పించనున్నారు. ఇక రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులకు అర్హులైన నాయకులు జిల్లాలో పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. పార్టీ ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే టిక్కెట్లను త్యాగం చేసినవారూ ఉన్నారు. వీరిలో ఒకరిద్దరికి ఎమ్మెల్సీలుగా, మరి కొంతమందికి రాష్ట్రస్థాయి కార్పొరేషన్లలో ద్వారా న్యాయం చేసే విషయాన్ని అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు సమాచారం.

SUNDAY SPECIAL

గొప్పగా జీవించడం అంటే ఏమీ లేదు. జీవించి ఉండటమే గొప్పగా జీవించి ఉండటం..!


- అన్నారు ప్రముఖ తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి

ఫెయిల్యూర్ ఈజ్ ఏ పార్ట్ ఆఫ్ లైఫ్. ఇఫ్ యూ డోన్ట్ ఫెయిల్. యూ డోన్ట్ లర్న్. ఇఫ్ యూ డోన్ట్ లర్న్. యూ విల్ నెవర్ ఛేంజ్.

- అన్నారు మానసిక తత్వవేత్త జెన్నిఫర్ లోఫిజ్

ఈ రోజు నిన్ను తీవ్రంగా భయపెట్టే సమస్య. కొంతకాలం తరువాత అది నీకు చాలా చిన్నదిగా కనిపిస్తుంది. ఇంత చిన్న విషయానికా అంతగా నేను భయపడ్డాను. అని నిన్ను నువ్వు నవ్వుకునేలా చేస్తుంది. అయితే ఆ కొంతకాలం వేచి చూసే ధైర్యం, ఓపిక సమాజంలో కొరవడుతుండటమే బాధాకరం.

అన్నీ తెలిసిన మనిషిని ఏదో ఒక అంశమో, విషయమో.. భయమో... మోహమో... మింగేస్తుంది. ఇలా 2023లో జిల్లావ్యాప్తంగా 543 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. వీరిలో 20 మంది రైళ్ల కింద పడి ఆత్మహత్య చేసుకోగా, 524 మంది వివిధ పద్ధతుల్లో ప్రాణాలు తీసుకున్నారు.



నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) ఏప్రిల్‌లో విడుదల చేసిన నివేదిక ప్రకారం 2022లో ప్రపంచంలోనే అత్యధికంగా భారత్‌లో 1.71 లక్షల మంది ఆత్మహత్య చేసుకున్నారు. దేశంలో ఆత్మహత్యల రేటు ప్రతి లక్షకు 12.4 మందికి పెరిగిందని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఇలాంటి పరిస్థితులకు దారితీస్తున్న అంశాలేమిటి అనే చర్చ ఇప్పుడు దేశవ్యాప్తంగా మొదలైంది. అయితే.. మానసిక ఒత్తిడే దీనికి ప్రధాన కారణమని ఆరోగ్య రంగ నిపుణులు చెబుతున్నారు.

క్షణికావేశం వద్దు...
ఒక్క క్షణం ఆలోచిద్దాం!

- సమస్యలను జయిద్దాం.. సుఖంగా జీవిద్దాం !
- జిల్లాలో ఆందోళన కలిగిస్తున్న ఆత్మహత్యలు
- 2023తో 500లకుపైగా బలవన్మరణాలు
- జీవితంలో పోరాడుతూ విజేతగా నిలవాలి
- మీరు లేకుంటే మీవాళ్ల స్థితి ఏమిటో అర్థం చేసుకోండి

సకల ప్రాణకోటిలో అత్యున్నతమైన మానవుడే చిన్న చిన్న కారణాలకు బలవన్మరణాలకు పూనుకొంటున్నారు. చావు ఒక్కటే సమస్యకు పరిష్కారంగా ఎంచుకొంటున్నాడు. విచ్ఛిన్నమైన ఉమ్మడి కుటుంబాలు, కనుమరుగవుతున్న స్నేహసంబంధాలు.. మనుషులను బలవన్మరణాల వైపు నడిపిస్తున్నాయి. విశేషమేమంటే దశాబ్దం క్రితం ప్రేమ వైఫల్యాలు, చదువు విషయాల్లో యువకులే ఎక్కువ శాతం మంది ఆత్మహత్యలు చేసుకునే వారు. ఇప్పుడు అవసరానికి మించిన ఖర్చులు, ఆడంబర జీవితాల కారణంగా ఎదురయ్యే ఆర్థిక సమస్యలు నడివయస్కులను మింగేస్తున్నాయి. సమస్యకు పరిష్కారం వెతుక్కునే సామర్థ్యం లేక, పరిష్కారం కోసం కొంత సమయం ఎదురుచూసే ధైర్యం లేక ఉరితాళ్లకు వేలాడుతున్నారు. ఇటీవల మరో కొత్త రుగ్మత ప్రారంభమైంది. మరణం తరువాత తను చూడని, తనకు తెలియని సానుభూతి కోసం ఆత్మహత్యలు చేసుకునే దృశ్యాలను మొబైల్‌లో రికార్డు చేస్తున్నారు.

ఓ ఇంటి పెద్ద మరణిస్తే ఆ కుటుంబపరిస్థితి అధ్వానంగా మారుతుంది. అప్పటివరకు తలుపుల చాటున ఇంటి పనులు చూసుకునే భార్యకు భర్త మృతి తర్వాత సమాజంలో ఏవిధంగా ముందుకు అడుగులు వేయాలో అర్థం కాక కన్నీరు కార్చని క్షణం ఉండదు. అల్లారు ముద్దుగా పెంచుకున్న కన్నబిడ్డలు ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబంలో నెలకొనే విషాదం వర్ణనాతీతం. ఏదైనా సమస్య పరిష్కారం కోసం ఆత్మహత్యే మార్గమా.. ఆత్మహత్యతో సమస్యలు పరిష్కారం అయిపోతాయా అని ఒక్క క్షణం ఆలోచించాలి. ఎదురైన సమస్యను ఆప్తులకు చెప్పుకోవడం ద్వారా ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన నుంచి బయట పడగలమని నిపుణులు చెబుతున్నారు.

● వ్యాధులు తగ్గి.. రుగ్మతలు పెరిగి...

పెరిగిన వైద్య సదుపాయాల క్రమంలో మనిషి మరణాన్ని శాసించే భయంకర వ్యాధులు తోకముడుచుకున్నాయి. ఒకప్పుడు ఊళ్లకు ఊళ్లు మింగేసిన ప్లేగు, కలరా వంటి వ్యాధులు ఇప్పుడు మచ్చుకైనా కనిపించడం లేదు. అంతే భయంకరమైన అంటువ్యాధి టీబీ ప్రభావం పూర్తిగా కట్టడి చేశాం. ప్రపంచాన్ని వణికించిన హెచ్ఐవీ భూతం ఎటుపోయిందో తెలియడం లేదు. మొన్నటి మొన్న కొత్తగా పుట్టుకొచ్చిన కరోనా వైరస్‌నూ జయించాం. ఇలా మనుషుల ప్రాణాలను హరించే వ్యాధులు కట్టడి అవుతున్నాయి కానీ, బలవంతంగా ప్రాణాలు తీసుకునే మానసిక బలహీనతలు, రుగ్మతలు మాత్రం క్రమక్రమంగా పెరిగిపోతున్నాయి.

● పెరుగుతున్న ఒంటరితనం

గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉన్న సమయంలో ఒకరి బాధలను మరొకరు పంచుకునేవారు. దీంతో సమస్యలకు పరిష్కారం దొరకడం తో ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన ఉండేది కాదు. ఇప్పటిరోజుల్లో ఇంట్లో భార్య, భర్త, పిల్లలు మాత్రమే ఉంటున్నారు. కుటుంబ కలహాలు తలెత్తినప్పుడు మరొకరితో తమ బాధలు చెప్పుకోలేక వారిలో వారే కుంగిపోతూ ఆత్మహత్యవైపు అడుగులు వేస్తున్నారు. ఈ రోజుల్లో కుటుంబమంతా ఒకే దగ్గర కూర్చొని అరగంట కూడా మాట్లాడుకోవడం లేదు. అదేమిటంటే సమయం లేదు బిజీ అంటుంటారు. ఎదురైన సమస్యను పోరాడి పరిష్కరించుకోవాలే తప్ప సమస్య నుంచి తప్పించుకు నేందుకు ప్రాణాలను విడవాలనుకోవడం సరైన నిర్ణయం కాదు.

- నెల్లూరు (క్రైం)

ఇలా ఎదుర్కోండి!

- ధైర్యం, ఆత్మవిశ్వాసం, మంచి ఆలోచనలతో భవిష్యత్తును చక్కగా ఊహించుకోవాలి.
- ఆత్మహత్య భావనలో ఉన్న వారిని ఒంటరిగా ఉంచకూడదు. వీలైనంత వరకు ఇంట్లో వారందరి మధ్య ఉంచుతూ కుటుంబ సభ్యులంతా వారిలో ధైర్యం నింపాలి.
- సాధారణంగా ఆత్మహత్య భావన ఉన్నవారు చావు గురించి మాట్లాడటం, డైరీ, ఇతర పుస్తకాల్లో ఎలా చావాలో వంటి అంశాలను రాస్తుంటారు. వాటిని గమనిస్తూ ఉండాలి
- ఆత్మవిశ్వాసం, పాజిటివ్ థింక్ పుస్తకాలు, బిహేవియర్ థెరిపీ, కౌన్సెలింగ్ ప్రక్రియలు శక్తివంతంగా ఉపయోగపడతాయి.
- వీలైనంత వరకు ఆత్మహత్య భావన ఉన్న వారికి ఆత్మహత్యకు సహకరించే వస్తువులను అందుబాటులో లేకుండా చూడాలి.



అవగాహన సదస్సులతో ప్రయోజనం

ఆత్మహత్యకు పాల్పడుతున్న వారిలో యువకుల నుంచి వృద్ధుల వరకే ఎక్కువగా ఉంటున్నారు. ప్రధానంగా మానసిక ఒత్తిడితోనే ఈ దారుణానికి పాల్పడుతున్నారు. ప్రభుత్వంతో పాటు సామాజికవేత్తలు, పత్రికలు, సమాజసేవకులు, స్వచ్ఛందసంస్థలు, లాయర్లు, డాక్టర్లు ఇలా అన్ని వర్గాల వారు ఆత్మహత్యలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల ఆలోచనల్లో మార్పు తీసుకురావచ్చు. ఓ వ్యక్తి మరణం వల్ల ఆ కుటుంబం మొత్తం చిన్నాభిన్నం అవుతుంది. ఆత్మహత్య సమస్యకు పరిష్కారం అనుకుంటారే కానీ ఎన్నో సమస్యలకు పునాది అని ఎవరూ భావించడం లేదు.

- ఈదూరు భాస్కరయ్య, న్యాయవాది, నెల్లూరు

సమస్యకు చావు పరిష్కారం కాదు

జిల్లాలో ఎక్కువగా ఆత్మహత్యలు చూస్తున్నాము. చిన్న చిన్న విషయాలకూ ఎంతోమంది ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ఇలాంటి కేసుల్లో విచారణ చేసిన తర్వాత అసలు ఆత్మహత్య చేసుకునేంత పెద్ద సమస్యలు కనిపించడం లేదు. రోజూ ఇలాంటి ఘటనలు చూస్తూనే ఉన్నాము. ఆత్మహత్యలపై అవగాహన సదస్సులను విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఆలోచించండి, సమస్యకు చావు ఒక్కటే పరిష్కారం కాదు.

- డీ శ్రీనివాసులరెడ్డి, నగర డీఎస్పీ



కొత్త కోరికలతో..

- నాల్గవ రోజూ తరగని భక్తి విశ్వాసం
- నేటితో ముగియనున్న రొట్టెల పండుగ



నెల్లూరు (సాంస్కృతికం) జూలై 20 : నాల్గవ రోజు శనివారం కూడా చెరగని విశ్వాసంతో మదినిండా కోరికల రొట్టెల కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము 4 గంటల నుంచి రాత్రి వరకు రద్దీ కొనసాగింది. స్వర్ణాల చెరువులో పవిత్ర స్నానాలు చేసి వరాల రొట్టెలను పట్టుకున్నారు. అనంతరం బారాషహీదులను దర్శించుకున్నారు. కాగా, చెరువులో ఉద్యోగం, ప్రమోషన్ రొట్టెలకు డిమాండ్ పెరిగింది. ఆ రొట్టెల కోసం భక్తులు పలువురిని కోరడం జరిగింది.

● భక్తిశ్రద్ధలతో తహలీల్‌ఫాతేహా

శనివారం మధ్యాహ్నం 1గంటకు బారాషహీద్‌లకు తహలీఫాతేహా భక్తిశ్రద్ధలతో జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన గంధమహోత్సవానికి ముగింపుగా శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. దర్గాలో గంధం చదివింపునకు ప్రత్యేక పూజలు, దువా నిర్వహించారు. అనంతరం బారాషహీద్‌లకు గంధం లేపనం చేసి దువా చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సమీ హుసేనీ, షంషుద్దీన్, దర్గా ఉత్సవ కమిటీ చైర్మన్ షేక్.ఖాదర్‌బాషా, ఉపాధ్యక్షుడు న్యాయతుల్లా, ప్రధాన కార్యదర్శి కరిముల్లా, కార్యదర్శి మునీర్, సాబీర్‌ఖాన్ పాల్గొన్నారు.

● దర్గా తాళం పగులగొట్టారు

శనివారం తెల్లవారుజామున దర్గా తలుపులు తెరవకపోవడంతో భక్తులు దర్శనం కోసం ఇబ్బందులు పడ్డారు. ముందు రోజు రాత్రి దర్గా మూసిన తర్వాత తాళాలను వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ దగ్గర ఉంచుకుని తిరిగి తెల్లవారుజామున తెరవాలి. అయితే ఇన్‌స్పెక్టర్ దర్గా తాళాలను హుండీలు పాడుకున్న కాంట్రాక్టర్ మనిషికి ఇచ్చారు. ఆయన సమయానికి రాకపోవడంతో సయ్యద్‌సమీహుసేనీ దర్గా ఉత్సవ కమిటీ, పోలీసుల సమక్షంలో తాళాలు పగలగొట్టి భక్తులకు దర్శనం కల్పించారు. ఇది చర్చనీయాంశంగా మారింది. సాయంత్రం కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుమారుడు దినేష్‌రెడ్డి బారాషహీద్‌లను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

● సూపర్‌సిక్స్ రొట్టెలు అందుకున్న ఎమ్మెల్యే

రాష్ట్రం సుభిక్షంగా ఉండి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలని బారాషహీద్‌లను ప్రార్థించి స్వర్ణాల చెరువులో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూపర్ సిక్స్ (6 రొట్టెలు) రొట్టెలను పట్టుకున్నారు. తొలుత టీడీపీ నాయకులు భానుశ్రీ, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, సయ్యద్ సమీహుసేనీ, కార్పొరేటర్లు తదితరులతో కలిసి ఆయన దర్గాలో పూజలు చేశారు. అనంతరం స్వర్ణాల చెరువులో ప్రత్యేక వేదికపై సూపర్‌సిక్స్ భారీ రొట్టెలను ఉంచి ప్రార్థనలు చేసి, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి రొట్టెలను పట్టుకున్నారు. అందులో తొలి ముక్కను తన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డికి తినిపించారు. ఈ కార్యక్రమంలో దర్గా ఉత్సవ కమిటీ చైర్మన్ షేక్.ఖాదర్‌బాషా, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

● నేటితో ముగింపు

ఆదివారం రాత్రి రొట్టెల పండుగ ముగుస్తుందని ఉత్సవ కమిటీ చైర్మన్ ఖాదర్‌బాషా తెలిపారు. ఈ పండుగ కోసం నెలరోజులుగా శ్రమించిన వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులను, సిబ్బంది సేవలకుగాను సన్మాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.



స్వర్ణాల చెరువులో భక్తులు



మొక్కు తీర్చుకుంటూ..



మాకూ కోరికలున్నాయి.. రొట్టెలు మార్చుకుంటున్న పోలీసులు



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి



బారాషహీద్ దర్గాలో భక్తజనం



పదేళ్లుగా వస్తున్నాం



ఈ పండుగ అంటే మాకు ఎంతో నమ్మకం. అందుకే ఇంటిల్లిపాది పదేళ్లుగా ఇక్కడకు వస్తున్నాము. ఈసారి ఉద్యోగ రొట్టె వదిలాము. మాకు అంతా మంచే జరుగుతోంది. కుల, మతాలకు అతీతంగా ఇక్కడకు వచ్చి అందరూ కలిసి ఒక్కటిగా ఒకే నమ్మకాన్ని పాటించడం గొప్ప విషయం.

- సుధారాణి, తిరుపతి

1982 నుంచి వస్తున్నా



నేను నెల్లూరు ఆడపడుచుని. చెన్నైలో పెళ్లిచేసుకుని అక్కడే ఉంటున్నా. 1982 నుంచి ఈ పండక్కి వస్తున్నా. 5వ తరగతి చదువుకునే రోజుల్లో స్నేహితులతో కలిసి రహస్యంగా ఇక్కడకు వచ్చా. అప్పటి నుంచి ఒక్క సంవత్సరం కూడా ఆగకుండా వస్తున్నా. ఈసారి వ్యాపారం, పెళ్లి, చదువు రొట్టెలు పట్టుకున్నాము.

- శారద కుటుంబం, చెన్నై

అన్నీ రొట్టెలు పట్టుకున్నాం



20 సంవత్సరాలుగా మా కుటుంబం నెల్లూరుకు వస్తోంది. ప్రతిసారి కోరుకున్న రొట్టెలను పట్టుకుని వెళ్తాము. అనుకున్నది జరుగుతుంది. ఈసారి అందరి కోసం అన్ని రకాల రొట్టెలు పట్టుకున్నా. స్నేహితులకు కూడా ఇద్దామని తీసుకున్నా.

- రాబియా కుటుంబం, సింగరాయకొండ

రెండోసారి వచ్చా



నేను ఇక్కడకు రెండవ సారి వచ్చాను. నాతో పాటు నా స్నేహితులు కూడా వచ్చారు. తొలిసారి కోరుకున్న రొట్టె అందుకున్నా. అది నెరవేరింది. ఇప్పుడు చదువు, ఉద్యోగం రొట్టెలను తీసుకున్నా. అందుకే మళ్లీ వచ్చా.

- రూప, ప్రొద్దుటూరు

ఇది 15వసారి రావడం

15 సంవత్సరాలుగా ఈ పండక్కి వస్తున్నా. ప్రతిసారి నేను అనుకున్నది నెరవేరుతోంది. ఈ సారి వ్యాపారం బాగా జరగాలని రొట్టెను అందుకున్నాను. ఇక్కడ అన్నీ ప్రాంతాల వారు వస్తుంటారు. వాళ్లం దరిని చూస్తుంటే చాలా సంతోషంగా ఉంటుంది.

- నమినతాజ్ కుటుంబం, చిక్‌బల్లాపూర్, కర్ణాటక

మాకు ఉద్యోగం రొట్టె కావాలి..!



- దర్గా వద్ద యువత వెంపర్లాట

నెల్లూరు(సిటీ), జూలై 20 : నాకు ఉద్యోగం రొట్టె కావాలి.. ఎక్కడుంది..? మా అబ్బాయికి ఉద్యోగం రొట్టె ఇస్తారా..?, మా అమ్మాయికి జాబ్ రొట్టె కావాలండీ కాస్త ఇస్తారా..? చాలా సార్లు తిరుగుతున్నాం. అంటూ యువత, వారి తల్లిదండ్రులు బారాషహీద్ దర్గా వద్ద ఉద్యోగం రొట్టె ఘాట్ వద్ద వెంపర్లాడుతూ కనిపించారు. రొట్టెల పండుగ నాలుగోవ రోజు దర్గా వద్ద భక్తులు తాకిడి కనిపించింది. ఇందులో భాగంగా ఉద్యోగం, పెళ్లి రొట్టె ఘాట్ల వద్దే అత్యధికంగా భక్తులు ఉండటం గమనర్హం. మిగిలిన రొట్టె ఘాట్ల వద్ద స్వల్పంగా భక్తులు ఉన్నారు.

సంగం బ్యారేజీ వద్ద యాత్రికుల సందడి

సంగం, జూలై 20: స్థానిక బ్యారేజీ వద్ద రొట్టెల పండుగకు వచ్చే యాత్రికులతో సందడి నెలకొంది. నెల్లూరు బారా షహీద్ దర్గాకు వచ్చిన భక్తులు ఏఎస్‌పేట దర్గాకు వెళ్తూ మార్గమధ్యలో ఈ బ్యారేజీ వద్దకు వచ్చి వంట చేసుకుని తిని కాసేపు సేదతీరుతారు. యాత్రికులను పెన్నానదిలో స్నానాలకు దిగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు

- జిల్లా కలెక్టర్ ఆనంద్



కమాండ్ కంట్రోల్ రూమ్‌ను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ ఆనంద్

నెల్లూరు(సాంస్కృతికం), జూలై 20 : నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగ సందర్భంగా పారిశుధ్య ఏర్పాట్లు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆయన దర్గాలో పర్యటించి పోలీసు కమాండ్ కంట్రోలు రూమ్‌ను పరిశీలించారు. రొట్టెల పండుగ పూర్తయ్యే వరకు పారిశుధ్యం, తాగునీరు, స్నానాల ఘట్టాల వద్ద శుభ్రం చేయాలన్నారు. పోలీసు శాఖ శాంతిభద్రతలు, ట్రాఫిక్, క్యూల నియంత్రణలు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ శర్మద, సిటీ ప్లానర్ దేవీకుమారి పాల్గొన్నారు.

బురద తొక్కితేనే బడికి..!



చిరుజల్లులు కురిసినా సరే ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లాలంటే చిన్నారులు బురద రోడ్డులో వెళ్లాల్సిందేనని మండలంలోని చినఅన్నలూరు పంచాయతీ తొగురువారిపాలెం గ్రామస్థులు పేర్కొన్నారు. సుమారు 20 మందికిపైగా విద్యార్థులు నిత్యం పుస్తకాలు మోసుకుంటూ.. ఈ రోడ్డులో ఎక్కడ బురదలో జారిపడ తామోనన్న భయంతో తల్లిదండ్రు లను వెంట తీసుకుని బడికి పోతున్నారు. తొగురువారిపాలెం నుంచి తూర్పుమాలపాలెంలోని పాఠశాలకు వెళ్లే ఈ దారినే గ్రామస్థులు కూడా వినియోగించు కుంటున్నారు. గతంలో ఎంపీపీ గ్రాంటు ద్వారా రోడ్డు మంజూరు కాగా, అప్పటి వైసీపీ ప్రభుత్వంలో సర్పంచు తీర్మానం ఇవ్వకపోవడంతో పనులు ప్రారంభంకా లేదు. గ్రామంలోని రోడ్డు దుస్థితిని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పరిశీలించి సిమెంటు రోడ్డును ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- కలిగిరి

ద్విచక్ర వాహనం బోల్తా: ఇద్దరికి తీవ్ర గాయాలు




ఉదయగిరి వైద్యశాలలో చికిత్స పొందుతున్న షఫీవుల్లా

దుత్తలూరు (ఉదయగిరి రూరల్), జూలై 20: నందిపాడు గ్రామం వద్ద శనివారం ద్విచక్ర వాహనం బోల్తా పడి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఉదయగిరి పట్టణం దిలావర్‌భాయ్‌వీధికి చెందిన అజ్మతుల్లా, షఫీవుల్లాలు మోటార్‌బైక్‌పై నందిపాడు గ్రామంలోని బంధువుల ఇంటికెళ్లారు. తిరిగి స్వగ్రామానికి వస్తుండగా గ్రామంలోని మసీదు వద్ద ఉన్న స్పీడ్‌బ్రేకర్ వద్ద బైక్ అదుపు తప్పడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గాయపడిన ఇద్దరిని స్థానికులు 108లో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

గుడిపల్లిపాడు వద్ద నెల్లూరు వాసి మృతి

నెల్లూరురూరల్, జూలై 20 : నెల్లూరురూరల్ మండల పరిధిలోని గుడిపల్లిపాడు నరుకూరు కూడలి వద్ద నెల్లూరుకు చెందిన ఓ వ్యక్తి మరణించి ఉండటాన్ని శనివారం రూరల్ పోలీసులు గుర్తించారు. పోలీసుల వివరాల మేరకు... నెల్లూరు నగరంలోని నవాబుపేట పుల్లమ్మ వీధికి చెందిన గడ్డం ప్రభాకర్(49) ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. మద్యం సేవించి బయటకు వెళ్లి రాత్రుళ్లు ఇంటికి రాకుండా ఉండటం ఆయనకు అలవాటు. అదే క్రమంలో శుక్రవారం ఇంట్లో మద్యం సేవించి నడుచుకుంటూ బయటకు వచ్చిన ప్రభాకర్‌రెడ్డి గుడిపల్లిపాడు వద్ద రోడ్డు పక్కన చనిపోయి ఉండటాన్ని అతని భార్య లక్ష్మీకి సమాచారం అందింది. దీంతో ఆమె ఘటనాస్థలికి వెళ్లి అతనిని గుర్తించింది. ఆయన శరీరంపై దోకుడు గాయాలుండడంతో గుర్తుతెలియని వాహనం ఢీకొని తన భర్త చనిపోయి ఉంటాడని భావిస్తోంది. ఈ మేరకు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ మారుతీకృష్ణ తెలిపారు.

తల్లిదండ్రులకు 435 మంది చిన్నారుల అప్పగింత



పిల్లలను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), జూలై 20 : బారాషహీద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగ నాలుగో రోజు యాత్రికుల రద్దీ ఆధారంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో 435 మంది తప్పిపోయిన చిన్నారులను తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. శనివారం బందోబస్తును ఎస్పీ కృష్ణకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ కెమెరాల నిఘా నీడలో బారాషహీద్ దర్గా ప్రాంగణం, పరిసర ప్రాంతాలు ఉన్నాయన్నారు. నాలుగో రోజు దాదాపు 1500 మంది యాత్రికుల వాహనాలను ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ చేసినట్లు తెలిపారు. దర్గాలో డ్రోన్, పిటిజెడ్, సీసీ టీవీ పుటేజీలను నిరంతరం పరిశీలిస్తున్నామన్నారు. సీసీఎస్ పోలీసులు సస్పెక్ట్‌ను అదుపులోకి తీసుకుని నిరంతరం విచారిస్తున్నారని చెప్పారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	135
లేయర్ లైవ్	110
స్కిన్ చికెన్	242
స్కిన్‌లెస్	268
లేయర్	187

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.6983
వెండి కిలో ధర	రూ. 91,500
వెండి ఒక గ్రాము	రూ. 93.50

రోగుల కడుపు మాడాల్సిందే!

- జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు అందని భోజనం
- ప్రతిరోజూ అన్నం కొని తినాల్సిందే..!
- రోగులకు తప్పని ఆర్థిక ఇబ్బందులు
- 10నెలలుగా నిలిచినా పట్టించుకోని అధికారులు

ఉదయగిరి, జూలై 20: జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలల్లో అడ్మిన్ అయ్యే గర్భిణిలు, రోగులకు వారు డిశ్చార్జ్ అయ్యేవరకు ప్రతిరోజూ అందే మూడు పూటల భోజనం పది నెలలుగా నిలిచిపోయింది. ఈ సమస్యతో వారు కొంత ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే వైద్యం చేయించుకోలేని పేదలు ప్రభుత్వ ఆస్పత్రి వచ్చి చేరతారు. వారు ప్రతిరోజూ బయట కొని తినాల్సిన పరిస్థితి దాపురించింది. ఈ విషయం ఆస్పత్రి వైద్యాధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు. జిల్లాలోని వైద్యశాలల్లో వింజమూరు, బుచ్చి, ఇందుకూరుపేట, పొదలకూరు, వెంకటాచలం, ఉలవపాడు, కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రాలు, రాపూరు, ఉదయగిరి, అల్లూరు 50 పడకల వైద్యశాలలు, కందుకూరు, కావలి 100 పడక వైద్యశాలలు, ఆత్మకూరు 150 పడక వైద్యశాలలుగా కొనసాగుతున్నాయి. ఈ వైద్యశాలల్లో రోగులు, గర్భిణిలకు ఎన్నో ఏళ్ల నుంచి ఆహారం అందజేసేవారు. ప్రస్తుతం ఈ విధానం నిలిచి పోవడంతో రోగులు కొందరు ఇళ్ల నుంచి క్యారియర్లు తెచ్చుకుంటున్నారు. మరి కొందరు బయట హోటళ్ల నుంచి కొనుగోలు చేసి ఆకలి తీర్చుకుంటు న్నారు. ఒక్క రోగికి రోజుకు రూ.80లు, గర్భవతికి రూ.100ల చొప్పున ప్రభుత్వం చెల్లించేది. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో భోజనం పెట్టేందుకు ప్రస్తుతం ఒకేవ్యక్తి టెండర్ దక్కించుకు న్నాడు. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలకు గుత్తేదారు భోజనం అందించలేక చేతులెత్తాశాడు. దీంతో జిల్లాలోని అన్ని వైద్యశాలల్లో ఆహారం పంపిణీ నిలిచింది.



బయట కొనుగోలు చేసి భోజనం తెస్తున్న రోగి బంధువు



ఉదయగిరి వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులు

త్వరలో టెండర్లు



గతంలో జిల్లాలోని అన్ని వైద్యశాలలకు ఒకటే టెండర్ నిర్వహించేవారు. ఆ విధానానికి గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో ప్రతి వైద్యశాల పరిధిలో టెండర్లు పిలిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో భోజనం పంపిణీ అమల్లోకి వస్తుందన్నారు.

- రమేష్‌నాథ్, డీసీహెచ్‌ఎస్

సెప్టెంబరులో టైపు పరీక్షలు

నెల్లూరు(సాంస్కృతికం), జూలై 20 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబరు నెలలో షార్ట్‌హ్యాండ్ టైపు పరీక్షలు నిర్వహిస్తుందని జిల్లా టైప్ ఇన్‌స్టిట్యూట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జీవీటీ ప్రభాకర్, జోనల్ కార్యదర్శి ఏ.రమేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సెప్టెంబరు 21, 22వ తేదీలలో షార్టుహ్యాండ్ పరీక్షలు, 28, 29వ తేదీలలో తెలుగు, ఇంగ్లీషు లోయర్, హయ్యర్ టైపు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 31వ తేదీలోగా స్థానిక టైపు ఇన్‌స్టిట్యూట్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఫోర్జరీ స్కాంలో ఏడుగురిపై కేసు

- జాబితాలో మేయర్ భర్త పేరు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), జూలై 20 : నగరపాలకసంస్థ కమిషనర్ సంతకాల ఫోర్జరీ కేసులో దర్గామిట్ట పోలీసులు ఏడుగురిపై కేసునమోదు చేశారు. కమిషనర్లు డి.హరిత, వికాస్‌మర్మత్‌ల సంతకాలను కొందరు ఫోర్జరీ చేసి అక్రమాలకు పాల్పడ్డారు. ఈ వ్యవహారంలో భారీగా నగదు చేతులు మారాయని గత గత కమిషనర్ వికాస్ మర్మత్ ఇటీవల దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పీపీఓలు ప్రవీణ్‌కుమార్, దేవేంద్ర, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ కార్యదర్శులు నాగేంద్రబాయి, కార్తీక్ మాశవ్య, స్ట్రక్చరల్ ఇంజనీర్ అండ్ లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్ దిలీప్‌కుమార్, మేయర్ భర్త జయవర్ధన్, ఈయన సహాయకుడు శివకృష్ణలపై కేసు నమోదు చేశారు.

పెంచలకోనలో వేలం నిర్వహణ




వేలంలో పాల్గొన్న పాటదారులు

రాపూరు (డక్కిలి), జూలై 20 : పెంచకోన క్షేత్రంలో తలనీలాల సేకరణ, నిత్యన్నదానంలో భక్తులు సమర్పించే మిక్సిడ్ బియ్యం, నూనె, నెయ్యి డబ్బాలు విక్రయించడం, ఇతర భూముల నిర్వహణకు ఆలయ అధికారులు శనివారం వేలం నిర్వహించారు. వీటిలో తలనీలాలు సేకరణకు ఎవరూ డిపాజిట్లు చెల్లించకపోవడంతో వేలం వాయిదాపడింది. మిక్సిడ్ బియ్యం కిలో రూ.43, నూనెడబ్బాలు ఒకటి రూ.25 వంతున వేలంలో పాటదారులు దక్కించుకున్నారు. అలాగే వావిలేరు గ్రామ సర్వే నెం. పరిధిలోని 3-72, 0-,1 1-33, 3-17లోని 8-77 ఎకరాల భూమికి ఏడాదికి రూ.96వేలు, రామకూరు గ్రామ సర్వే నెం.22లోని 2.84 ఎకరాలకు ఏడాదికి రూ.2,200లకు దక్కించుకున్నారు. మిగిలిన భూములకు డిపాజిట్టు చెల్లించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఆ భూములకు వేలం పాట వాయిదా పడింది.

కావలిలో మరో జింక మృతి

కావలిరూరల్,జూలై 20: కావలి-ఉదయగిరి రోడ్డులోని నగరవనం సమీపంలో శనివారం మరో జింక మృత్యువాత పడింది. శుక్రవారం ఆ ప్రాంతంలో ఓ జింక మృతి చెందగా దాన్ని అటవీఅధికారులు స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. వరుసగా ఒకే ప్రాంతంలో జింకలు మృతి చెందుతుండటంతో వన్యప్రాణులకు రక్షణ కరువవుతోంది. శనివారం మృతి చెందిన జింక కొమ్ము ఒకటి విరిగి ఉండటం, జింక మృతదేహాన్ని కొంతభాగం కుక్కలు తినిఉండటాన్ని స్థానికులు గుర్తించారు. అనంతరం వారు అటవీ అధికారులకు సమాచారం ఇవ్వగా ఫారెస్ట్ బీట్ ఆఫీసరు వెంకట్రావు, సిబ్బంది హుటాహుటీన సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.దాన్ని వారు స్వాధీన పరుచుకుని జీపులో అటవీశాఖ కార్యాలయానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బీట్ ఆఫీసరు వెంకట్రావు మాట్లాడుతూ ఫారెస్ట్‌లో జింకలు తిరుగుతున్నాయని, అవి ప్రమాదవశాత్తు మృత్యువాత పడుతున్నాయన్నారు. శుక్రవారం మృతి చెందిన జింకను పశువైద్యాధికారి పంచనామా చేసిన అనంతరం దాన్ని కాల్చివేశామన్నారు. శనివారం మృతి చెందిన జింకను కూడా స్వాధీనపరుచుకుని పంచనామా అనంతరం కాల్చివేస్తామన్నారు.



మృతి చెందిన జింక

పేరుకే పీఐయూ కార్యాలయం?

- కొద్దిరోజులు మాత్రమే ఆత్మకూరు అద్దెభవనంలో కొనసాగిన కార్యాలయం
- ఇన్‌చార్జి పాలనే దిక్కు
- ప్రస్తుతం నెల్లూరు నుంచే అధికారుల కార్యాకలాపాలు

ఆత్మకూరు, జూలై 20: పదేళ్ల కిందట ఆత్మకూరులో ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ సబ్ డివిజన్ (పీఐయూ) ఏర్పాటైంది. గతంలో నెల్లూరుపాళెం వద్ద అద్దె భవనంలో కొన్నినెలలు మాత్రమే కార్యాలయం పెట్టి మూసివేశారు. అంతే.. ఇప్పటివరకు ఆత్మకూరులో పీఐయూ సబ్‌డివిజన్ కార్యాలయమే లేదు. అధికారులు మాత్రం జిల్లా కేంద్రమైన నెల్లూరు నుంచే తమ కార్యాకలాపాలు కొనసాగిస్తు న్నారు. దానికితోడు ఇన్‌చార్జి అధికారుల పాలన కొనసాగుతోంది. కార్యాలయంలో డీఈతో పాటు ముగ్గురు ఏఈలు, సీనియర్ అసిస్టెంట్ ఉండాల్సి ఉంది. ప్రస్తుతం పీఐయు ఏఈ సుమన ఇన్‌చార్జి డీఈగా కొనసాగుతున్నారు. ఏఈ సురేష్‌బాబు సైతం పంచాయతీ రాజ్ ఇన్‌చార్జి డీఈగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మరో ఏఈ ఉమామ హేశ్వరరావు గత నెలలో పదవీ విర మణ పొందారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎంజీఎస్‌వై, నాబార్డు, ఆర్‌ఐడీ తదితర నిధులతో మంజూరయ్యే పనులను పీఐయూ అధికారులు పర్యవేక్షించాల్సి ఉంది. పదేళ్లుగా ఈ సబ్‌డివిజన్ పరిధిలోని ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, చేజర్ల, సంగం, మర్రిపాడు మండలాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయి. ప్రస్తుతం రూ.9కోట్లతో ఆత్మకూరు మండలంలోని రామస్వామ పల్లి రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఇటీవల మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు చేజర్ల మండలం పెరుమాళ్లపాడుకు రూ.4కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపారు. కోట్ల రూపాయల పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు మాత్రం ఆత్మకూరులో సబ్ డివిజన్ కార్యాలయం లేకపోవడం విచారకరం అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆత్మకూరులో పీఐయూ సబ్‌డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు రెగ్యులర్ అధికారులను నియమించాల్సిన ఆవశ్యత ఎంతైనా ఉందని ప్రజలు చెబుతున్నారు.

నేషనల్ స్కాలర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకోండి

నెల్లూరు(హరనాథపురం), జూలై 20 : అర్హులైన 9, 10, ఇంటర్, ఉన్నత విద్య అభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థులు నేషనల్ స్కాలర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల శాఖ సహాయ సంచాలకుడు ఎం.వినయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.స్కాలర్‌షిప్స్.జీఓవి.ఇన్ పోర్టలలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రీ మెట్రిక్ కోసం ఆగస్టు 31, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ కోసం అక్టోబరు 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన దివ్యాంగ విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

సగటు వర్షపాతం 7.5 మి.మీ

నెల్లూరు(హరనాథపురం), జూలై 20 : జిల్లాలో శనివారం సగటు వర్షపాతం 7.5 మి.మీగా నమోదైంది. జిల్లాలో అత్యధికంగా సీతారాంపురంలో 40.2 మి.మీ వర్షం పడగా, అత్యల్పంగా మనుబోలులో 1.4 మి.మీ వర్షం పడింది.

సోమశిలలో 9.767 టీఎంసీల నీరు నిల్వ

అనంతసాగరం, జూలై 20: సోమశిల పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా శనివారానికి డ్యాంలో 9.767 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఎగువ నుంచి 2క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా దిగువ డెల్టాకు 200, ఉత్తర, దక్షిణ కాలువలకు 10 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

23న ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జూలై 20: నగరంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 23వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి అధికారి ఎం.వినయ్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళాలో శరత్ ఇండస్ట్రీస్ వారు పాల్గొంటారని ఫిట్టర్, ఎలక్ట్రికల్, సివిల్ మెకానికల్ విభాగాల్లో ఐటీఐ, బీటెక్, డిప్లొమా చదివిన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చని పేర్కొన్నారు. ఎంపికైనా అభ్యర్థులకు రూ.15వేలకుపైగా జీతం ఉటుందని తెలిపారు. ఫిషరీస్ టైమ్స్, కెమిస్ట్రీ, అకౌంట్ విభాగాలకు బీఎస్సీ, బీకాం, ఎంకాం చదివిన వారు అర్హులని, ఎల్‌ఎంవీ, హెచ్‌ఎంవీ డ్రైవర్ పోస్టుకు పదో తరగతి, ఇంటర్ చదివినవారు అర్హులని ఏర్కొన్నారు. 18 నుంచి 30 ఏళ్ల లోపు వయసు ఉన్నవారు జాబ్‌మేళాలో పాల్గొనాలని తెలిపారు.

కార్యాలయాల్లో కనీస వసతులు కరువు

వరికుంటపాడు, జూలై 20: మండలంలోని తహసీల్దారు, వ్యవసాయ, విద్యా వనరుల కేంద్రం, పోలీస్‌స్టేషన్, మండల పరిషత్, హౌసింగ్, వెలుగు, ఉపాధిహామీ, పీఆర్ కార్యాలయాలు నిత్యం ఉద్యోగులు, ప్రజలతో రద్దీగా ఉండే ప్రభుత్వ కార్యాలయాలు కనీస వసతులకు నోచుకోవడం లేదు. గ్రామశివారులోని జాతీయ రహదారిని ఆనుకొని ఉండే ప్రధాన కార్యాలయాల్లో ఇతర వసతుల సంగతి అటుంచితే కనీసం మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేకపోవడంతో మహిళల బాధలు వర్ణనాతీతంగా మారాయి. అత్యవసర సమయంలో చేసేదేమిలేక ఆరుబయటకు పరుగులు తీయాల్సిన దుస్థితి నెలకొంది. జాతీయ రహదారి కావడంతో నిత్యం వాహనాల రద్దీ అధికంగా ఉండటం తో వారి బాధలు వర్ణణీతీతంగా మారాయి. హౌసింగ్, వెలుగు కార్యాలయాల ఆవరణలో మరుగుదొడ్లు ఉన్నా నిరుపయోగంగా ఉన్నాయి. నీటివసతి కల్పించకపోవడంతో ఏళ్ల తరబడి వృథాగానే పడిఉన్నాయి. దీంతో అటువైపు చూసిన ప్రతి ఒక్కరూ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై మండి పడుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల్లో వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



హౌసింగ్, వెలుగు కార్యాలయాల్లో నిరుపయోగంగా మారిన మరుగుదొడ్లు

మండలాభివృద్ధికి సహకరించండి : ఎంపీపీ

ఉదయగిరి, జూలై 20: మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపీపీ మూలె పద్మజా వినయ్‌రెడ్డి కోరారు. శనివారం స్థానిక స్త్రీశక్తి భవనంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు. శాఖలవారీగా అభి వృద్ధి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఆమె మాట్లాడారు. శకునాలపల్లి, గన్నేపల్లి, పుల్లాయపల్లి, కొండాయపాళెం, అప్పసముద్రం, బండగానిపల్లి, దాసరిపల్లి పంచాయతీల్లో నెలకొన్న నీటి ఎద్దడి నివారణకు బోర్లు వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మండల సమావేశానికి హాజరుకాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ఎంపీడీవోను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోడి రామాంజనేయులు, మాజీ సొసైటీ అధ్యక్షుడు మూలె వినయ్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి పాల్గొన్నారు.



ఎంపీడీవోను నిలదీస్తున్న నాయకులు

ప్రొటోకాల్‌పై ఎంపీడీవో నిలదీత

మండల సర్వసభ్య సమావేశంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ల ఫొటోలు లేకపోవడంపై టీడీపీ నాయకులు మట్ల రామయ్య, వెంకటేష్‌లు ఎంపీడీవో ఈశ్వరమ్మను నిలదీశారు. అధికారిక సమావేశంలో ప్రొటోకాల్ పాటించకపోవడం దారుణమని మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పాత ఫ్లెక్సీ ఉండడంతో ఏర్పాటు చేశామని, ఈసారి సమావేశానికి అలాంటి పొరపాటు జరుగకుండా చర్యలు చేపడతామని ఎంపీడీవో దేవరకొండ ఈశ్వరమ్మ సమాధానమిచ్చారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

దుత్తలూరు (ఉదయగిరి రూరల్), జూలై 20: దుత్తలూరు మెయిన్ ఫీడర్‌లో మరమ్మతుల దృ ష్ట్యా ఆదివారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ వెంకటసుబ్బయ్య శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ముగిసిన మొహర్రం వేడుకలు

వరికుంటపాడు, జూలై 20: తోటలచెరువుపల్లి మొహర్రం వేడుకలు శనివారం ముగిశాయి. తెల్లవారుజామున భక్తులు అగ్ని గుండ ప్రవేశం చేసి భక్తి భావాన్ని చాటుకున్నారు. సాయం త్రం గ్రామోత్సవం అనంతరం పీర్లను బావి స్నానం చేయించి పీర్ల చావిడికి తరలించారు. ఈ సందర్భం గా స్థానికులతో పాటు పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్య లో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ముజావర్లు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. తిమ్మారెడ్డిపల్లిలోనూ వేడుకలు జరిగాయి.

దివ్యాంగులకు చేతి కర్రల పంపిణీ

అనంతసాగరం: స్థానిక పాత పోస్టాఫీసు వీధిలోని ఇద్దరు దివ్యాంగులకు శనివారం టీడీపీ మండల నాయకులు చేతికర్రలు పంపిణీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు వీటిని ఇచ్చామన్నారు.

నేడు హనుమాన్ శోభాయాత్ర

ఆత్మకూరు, జూలై 20: పట్టణంలో ఆదివారం నిర్వహించనున్న హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని హనుమాన్ భక్త బృందం, హిందూ చైతన్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. శనివారం హనుమాన్ భక్త బృందం సభ్యులతో కలిసి పట్టణంలో ప్రచారం నిర్వహించారు. మధ్యాహ్నం 3గంటలకు పట్టణ సమీపంలోని అభయాంజనేయస్వామి ఆలయం నుంచి పాత సినిమా హాలు మీదుగా ఆర్టీసీ డిపో వరకు ఈ శోభాయాత్ర కొనసాగుతుందన్నారు. శోభాయాత్రకు తరలివచ్చే భక్తులకు అన్నదానం ఏర్పాట్లపై అన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి చర్చించి సన్మానించారు. కార్యక్రమంలో హనుమాన్ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి చొరవతో చెరువు తూము మరమ్మతులు



అనంతసాగరం చెరువు తూము వద్ద ఇసుక బస్తాలతో రింగ్‌బండ్ వేస్తున్న కూలీలు

అనంతసాగరం, జూలై 20: స్థానిక చెరువు తూమునకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చొరవతో మరమ్మతు పనులు జరుగుతున్నాయి. చెరువు కింద 1000ఎకరాలకు పైగా ఇటీవల రైతులు వరిసాగు చేశారు. అయితే తూము షెట్టరు దిగక నీటి ఇబ్బందులతో రైతులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ క్రమంలో సాగు చేసిన వరికి నీరందక నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. టీడీపీ మండలాధ్యక్షురాలు మునగపాటి సునీత, చల్లా శివారెడ్డి, కేతా శ్రీనివాసులు రెడ్డి సమస్యను మంత్రి ఆనం దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి తక్షణ పనులకు అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో చెరువు వద్ద తూముకు అడ్డంగా ఇసుక బస్తాలతో రింగ్‌బండ్ వేసి పనులు చేవడుతున్నారు. రెండురోజుల్లో సమస్య పరిష్కారమవుతుందని అధికారులు తెలిపారు.

స్తంభం కూలితేనే స్పందిస్తారా..?



ఉదయగిరి రూరల్, జూలై 20: స్థానిక నాగుల బావివీధిలోని విద్యుత్‌స్తంభం ఒరిగి ఎప్పుడు కూలుతుందో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ స్తంభం మూలపై ఉండడం, ఎలాంటి సపోర్టు లేకపోవడంతో ప్రస్తుతం వీస్తున్న ఈదురుగాలుల వర్షానికి కూలిపోయే ప్రమాద ముందని చెబుతున్నారు. స్తంభం కూలి ప్రమాదం జరుగక ముందే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఒరిగిన విద్యుత్ స్తంభం

తూము షట్టర్ల పరిశీలన

ఉదయగిరి రూరల్: గండిపాళెం జలాశయం కుడి, ఎడమ తూముల షట్టర్లను శనివారం జలవనరుల శాఖ డీఈ కందుకూరు చంద్రమౌళి నిపుణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీకేజీ అవుతున్న వీటికి మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వారి వెంట ఏఈలు సురేష్, వేణు పాల్గొన్నారు.



తూము షట్టర్లను పరిశీలిస్తున్న అధికారులు

నిత్యావసరాల ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

● తక్కువ ధరకు బియ్యం, కందిపప్పు విక్రయం

ఆత్మకూరు, జూలై 20: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న సింహాద్రి మార్ట్ వద్ద ఏర్పాటు చేసిన నిత్యావసరాల ప్రత్యేక కౌంటర్‌ను శనివారం ఆర్డీవో మధులత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజలకు తక్కువ ధరలకు నిత్యావసర సరుకులను అందించాలనే లక్ష్యంతో కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంది పప్పు కేజీ రూ.160, స్టీం రైస్ (బిపిటి రకం) కేజీ రూ.49, రా రైస్ కేజీ రూ.48లకు అందుబాటులో ఉంటాయన్నారు. కమిషనర్ షేక్ ఫజులుల్లా, తహసీల్దారు శివనాగిరెడ్డి పాల్గొన్నారు.



ఆత్మకూరులో కౌంటర్‌ను ప్రారంభిస్తున్న ఆర్డీవో మధులత

భక్తిశ్రద్ధలతో సుల్తాన్ షాహిద్ గంధోత్సవం

ఆత్మకూరు, జూలై 20: పట్టణంలోని హజరత్ సుల్తాన్ వలియా దర్గా గంధోత్సవాన్ని శనివారం తెల్లవారుజామున నిర్వహించారు. ముందుగా నిర్వాహకులు గంధం కలశమును అశ్వంపై ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకొచ్చారు. స్వామి వారి సమాధికి గంధం పూసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు గంధం పంచిపెట్టి తీర్థప్రసాదాలు అంద జేశారు. దర్గా ఫకీరుల వాయిద్యాలు చేస్తూ ఆలపించిన గీతాలు అలరించాయి.

చెన్నకేశవుడికి హనుమంతసేవ

సంగం, జూలై 20: మర్రిపాడులో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి శుక్రవారం అర్ధరాత్రి హనుమంతుడి సేవలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉత్సవ విగ్రహాన్ని గజమాలలతో అలంకరించి విద్యుత్ దీపాలంకరణలో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవానికి భక్తులు కర్పూర హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్‌పై అవగాహన

ఉదయగిరి రూరల్, జూలై 20: సున్నంవారిచింతల, ఉదయగిరి ప్రాథమిక పాఠశాలలో శనివారం జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ వైద్యాధికారి దివ్య, గండిపాళెం పీహెచ్‌సీ వైద్యాధికారి శివకల్పన విద్యార్థులు, గ్రామస్థులకు ఫ్లోరోసిస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్లోరైడ్ నీటిని తాగితే వచ్చే ఫ్లోరోసిస్ సమస్యలను వివరించారు. ఫ్లోరైడ్ కంటెంట్ అధికంగా ఉన్న టూత్‌పేస్ట్‌లను వాడరాదన్నారు. ఫ్లోరోసిస్ సమస్యతో బాధపడుతున్న వారు క్యాల్షియం, విటమిన్-సీ ఎక్కువగా ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్ర్కీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఫ్లోరోసిస్ సమస్యతో బాధపడుతున్న వారికి వాకర్స్, లాంబర్‌బెల్ట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు అంకమ్మ, ఆరోగ్య కార్యకర్తలు మన్సూర్‌అలీ, అరుణ్, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమికి ఆలయాల ముస్తాబు

ఆత్మకూరు, జూలై 20: మహిమలూరు, ఆత్మకూరులోని శివాలయం ప్రాంగణంలో వెలసిన షిర్డీ సాయిబాబా మందిరంలో ఆదివారం గురుపూర్ణిమ ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయాలను ముస్తాబు చేశారు. ఉదయం 6గంటలకు స్వామికి కాగడ హారతి, అభిషేకం, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, భజన సత్సంగం జరు గుతుందని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. మ హిమలూరు ఆలయంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు దాతలు యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, మహిత దంపతులు తెలిపారు.

యువత బాధ్యతాయుతంగా మెలగాలి

ఉదయగిరి రూరల్, జూలై 20: పట్టణంలోని ప్రభుత్వ, మేకపాటి వెంకురెడ్డి, ప్రగతి జూనియర్ కళాశాలల్లో శనివారం స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు నైతిక జీవనంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హఫీజ్ మాట్లాడారు. దేశాభివృద్ధిలో విద్యార్థులు, యువత పాత్ర కీలకమన్నారు. నేటియువత లక్ష్యర హిత జీవితం విధానంతో నైతిక పతనానికి లోనైందన్నారు. విలువైన సమయాన్ని మొబైల్ గేమింగ్, బెట్టింగ్, ధూమపానం, మద్యం, మాదవద్రవ్యాలకు డబ్బు వెచ్చిస్తూ మానసిక రుగ్మతలకు గురవు తున్నట్లు వాపోయారు. అలాంటి యువతలో బాధ్యతాయుత భావాన్ని కలుగజేసి సమాజంలో పేరుకు పోయిన చెడును నిర్మూలించేందుకు కృషి చేయడమే లక్ష్యమన్నారు. అనంతరం గోడపత్రికలు విడు దల చేశారు. కార్యక్రమంలో ఎస్ఐవో జిల్లా ఆర్గనైజర్ ఆజరుల్లా, కార్యదర్శి షాహిద్, ముజిమిల్ పాల్గొన్నారు.

పారిశుధ్యానికే ప్రాధాన్యం

సీతారామపురం. జూలై 20: మండలకేంద్రంలోని నారాయణంపేట, పండ్రంగి ప్రాంతాల్లో శనివారం ఎంపీడీవో అబ్దుల్‌కలాం ఆజాద్ పారిశుద్ధంపై ప్రత్యేకడ్రైవ్ నిర్వహించారు. మురుగు కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. దోమలు వృద్ధి చెందకుండా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.



బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్న ఎంపీడీవో అబ్దుల్‌కలాం ఆజాద్

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

అభివృద్ధికి నోచని ఆంజనేయుడి ఆలయం

● వసతులు లేక భక్తుల ఇక్కట్లు

వలేటివారిపాలెం, జూలై 20 : గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన ప్రసిద్ధి చెందిన ప్రసన్నాంజనేయుడి ఆలయానికి వచ్చే భక్తులకు వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఆలయానికి ప్రతి ఆది, మంగళ, శనివారాల్లో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి, మొక్కు తీర్చుకుంటుంటారు. ప్రతి ఏటా మే నెలలో హనుమజ్జయంతి సందర్భంగా గ్రామస్థులు వేడుకలు నిర్వహిస్తారు. అయితే ఈ ఆలయంలో భక్తులు పొంగళ్లు పెట్టుకునేందుకు షెడ్లు, స్నానాల గదులు, నీటివసతి, కూర్చోవడానికి నీడ, టాయ్‌లెట్లు, దారి సౌకర్యం లేదు. ఆలయం అభివృద్ధి చెందకపోవడానికి స్థల సమస్యే ప్రధాన కారణం. ఆలయం చుట్టూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం సోదరుల భూములు ఉన్నాయి. ఆలయ అభివృద్ధికి దివి శివరాం ఎకరా స్థలం విరాళంగా ఇస్తానని గతంలో ప్రకటించారు. అయితే ఇంతవరకు రిజిస్ట్రేషన్ చేయలేదు. దీంతో ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు దాతలు ముందుకు రావడంలేదని గ్రామస్థులు తెలిపారు.



శిథిలావస్థలో ప్రసన్నాంజనేయుడి ఆలయం


సాయి మందిరాల్లో నేడు గురుపౌర్ణమి వేడుకలు

కావలి రూరల్, జూలై20: మండలంలోని తుమ్మలపెంట సాయిబాబా మందిరంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నట్లు సాయిబాబా ఆలయ ట్రస్ట్ చైర్మన్ అలహరి చిట్టిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం సుప్రభాతసేవ, కాగడా హారతి, పంచామృత అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ ఉంటుందన్నారు. తుమ్మలపెంట, అన్నగారిపాలెం గ్రామాల ప్రజలు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

కావలిటౌన్ : గురుపూర్ణిమను పురస్కరించుకుని ముసునూరు శ్రీసాయిక్షేత్రంలో సాయినాథుడికి శనివారం లక్షమల్లెలార్చన నిర్వహించారు. ఉదయం కాగడ హారతి, మంగళధ్వని, గోపూజ, తులసి పూజ, ధుని పూజ, అభిషేకం జరిగాయి. రాత్రి సామూహిక లక్షమల్లెలార్చన, పల్లకి సేవ నిర్వహించారు. ఆర్టీసీ డిపో వెనుకనున్న నందదీప్ సాయిసమాజ్, పాతూరు శివాలయం వద్దనున్న బాబా ఆలయాల్లో కూడా పూజలు జరిగాయి. ఆదివారం గురుపూర్ణిమ సందర్భంగా పట్టణంలోని బాబా ఆలయాల్లో ఉత్సవాలకు ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. అన్ని ఆలయాల్లో మధ్యాహ్నం అన్నసంతర్పణ నిర్వహించనున్నారు.



బిట్రగుంట: సాయిబాబాకు పూజలు చేస్తున్న అర్చకుడు



కలిగిరి : ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు



కావలిటౌన్ : లక్షమల్లెలార్చనలో పాల్గొన్న భక్తులు

బిట్రగుంట : బోగోలు మండలంలోని షిర్డీ సాయి మందిరాల్లో గురుపౌర్ణమి సందర్భంగా మందిర శుద్ధి పూజలు శనివారం ప్రారంభమయ్యాయి. బోగోలు సాయి మందిరంలో జరిగిన కార్యక్రమంలో సాయి సేవకులతో పాటు ప్రవాస భారతీయులు బచ్చు కృష్ణకుమార్-సంధ్య దంపతులు పాల్గొన్నారు. విశ్వనాథరావుపేటలోని షిర్డీసాయి మందిరం విద్యుత్ దీపాలంకరణతో దగదగలాడింది. బిట్రగుంట ద్వారకానగర్ శేషసాయి మందిరంలో ప్రత్యేక పూజలు, సాయినామ సంకీర్తన కార్యక్రమాలు వ్యవస్థాపకులు కుట్టుబోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో నిర్వహించారు.

కలిగిరి : స్థానిక షిర్డీసాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఆలయంలో జరిగిన పాలభిషేకం, ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొన్నారు. మహిళలు ప్రదర్శించిన కోలాటం అందరినీ అలరించింది. ఆదివారం స్వామివారి సర్వదర్శనంతోపాటు, అన్నదానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులంతా అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.

25 నుంచి మంచినీటి పథకాలకు టెండర్లు

లింగసముద్రం, జూలై 20: రాళ్లపాడు ప్రాజెక్టు ఆధారంగా ఏర్పాటైన భారీ మంచినీటి పథకాలు, ఉలవపాడు మండలం భీమవరం మంచినీటి పథకం నిర్వహణకు, ఆపరేషన్స్‌కు ఈనెల 25 నుంచి ఆన్‌లైన్‌లో టెండర్లు దాఖలు చేసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సీహెచ్ రాజశేఖర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ టెండర్లు ఆగస్టు 8వతేదీ సాయంత్రం 4.30 గంటల వరకు వేయవచ్చని తెలిపారు.అదేరోజు సాయంత్రం 5 గంటలకు టెండర్ల టెక్నికల్ బిడ్‌ను తెరుస్తారని, 9న ఫైనాన్షియల్ బిడ్‌ను తెరుస్తారని చెప్పారు.మండలంలోని ఇతర నీటి పథకాలకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.3.10 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందని, ఇందులో 18 శాతం జీఎస్టీ పోను మిగిలిన మిగిలిన నిధులకు టెండర్లు పిలుస్తామని ఆయన వివరించారు.

ఆదరణ కేంద్రానికి మతిస్థిమితం లేని మహిళ

బిట్రగుంట, జూలై 20: బోగోలు మండలం ముంగమూరులోని ఆదరణ కేంద్రానికి శనివారం 50 ఏళ్ల అనాథ మతిస్థిమితం లేని మహిళను కొందరు తీసుకువచ్చి చేర్చారు. ఆదరణ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ కే శ్రావణ్‌కుమార్ ఆమెకు నూతన వస్త్రాలు అందచేసి ఆహ్వానించారు. గుడ్లూరు మండల పరిధిలో రోడ్డుపై ఆ మహిళ తిరుగు తుండగా సామాజిక కర్తలు కొందరు గమనించి ఆదరణ కేంద్రానికి తీసుకువచ్చారని నిర్వాహకులు సింహాద్రి భవానీలు తెలిపారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో జేబీ విద్యార్థుల ప్రతిభ

కావలిటౌన్, జూలై 2: డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో జేబీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. వీఎస్‌యూ శనివారం విడుదల చేసిన ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో విద్యార్థిని ఎస్‌కె షబీనా ఎమ్మెస్సీఎస్ గ్రూప్‌లో 9.83 గ్రేడ్ పాయింట్లు సాధించి టాపర్‌గా నిలిచింది. ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ బీఏ కోర్సుల్లో ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్ సబ్జెక్ట్‌లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. బీఎస్సీలోని ఫిజిక్స్, బాటనీ, జువాలజీలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని, బీఎస్సీ సీడీజెడ్ గ్రూప్‌లో పీ సురేంద్ర, ఎస్ దివ్య యూనివర్సిటీ ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విశ్వోదయా రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి, ఫైనాన్స్ కోర్సుల డైరెక్టర్ ఆర్ మాల్యాద్రి తదితరులు అభినందించారు.

మాలకొండ ఆదాయం రూ. 9,42,196

వలేటివారిపాలెం, జూలై 20 : మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల నుంచి రూ. 9,42,196 ఆదాయం వచ్చిందని ఆలయ డిప్యూటీ కమిషనర్ కే.బీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు.. అష్టోత్తరం టికెట్ల ద్వారా రూ. 5,350, కుంకుమార్చన ద్వారా రూ. 25,920, తలనీలాల ద్వారా రూ. 31,550, వాహనపూజల ద్వారా రూ. 4,400, ప్రత్యేకదర్శనం ద్వారా రూ. 1,63,000, స్థలపురాణం పుస్తకాల విక్రయం ద్వారా రూ. 740, రూముఅద్దెల ద్వారా రూ. 29,910, కవర్లు ద్వారా రూ. 4,200, లడ్డూ ప్రసాదం ద్వారా రూ. 1,78,785, అన్నదానం ద్వారా రూ. 4,78,225, విరాళాల ద్వారా రూ. 20,116 వచ్చిందన్నారు.

నేడు అభినందన సభ

కందుకూరు, జూలై 20: పట్టణ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఆదివారం సాయంత్రం అభినందనసభ ఏర్పాటుచేసినట్లు సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. వాసవీ గ్రంథాలయంలో సాయంత్రం 6 గంటలకు సభ ప్రారంభమవుతుందని, సాయంత్రం 3 గంటలకు పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్ నుంచి గ్రంథాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని ఆర్యవైశ్యులంతా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

మహిళలకు సైకిల్ వీడర్ల పంపిణీ

కందుకూరు: స్థానిక ఎస్సీ మహిళలకు కేవీకే ఆధ్వర్యంలో సైకిల్‌వీడర్లు, టార్పాలిన్ పట్టలను శనివారం ఉచితంగా అందజేశారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డాక్టరు జి. ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో వీటిని అందజేశారు. ఆయన మాట్లాడుతూ వివిధరకాల పంటలలో తక్కువ శ్రమతో కలుపు నిర్మూలనకు సైకిల్‌వీడర్లు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. సైకిల్ వీడర్లతో కలుపు నిర్మూలన చేసే పద్ధతిపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేవీకే కార్యక్ర మంలో కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

త్వరితగతిన 17 గ్రామాలకు సురక్షిత తాగునీరు

అల్లూరు, జూలై 20: స్థానిక చెర్లో సంపు వద్ద ఉన్న తాగునీటి పథకం మరమ్మతులను పూర్తిచేసి, త్వరితగతిన 17 గ్రామాల ప్రజలకు సురక్షిత తాగునీటిని అందిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలరావు అన్నారు. శనివారం ఆయన తాగునీటి పథకాన్ని టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్‌తో కలసి పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ తాగునీటి పథకం మరమ్మతులకు రూ.70 లక్షలు అవసరమవుతున్నాయన్నారు. జడ్పీ నిధుల కోసం నివేదిక పంపి, రాగానే మరమ్మతులు పూర్తి చేస్తామని తెలిపారు. అల్లూరు మండల ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను బీద గిరిధర్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ రంగస్వామి,టీడీపీ నాయకులు పలగాటి శ్రీనివాసులు రెడ్డి, బండి శ్రీనివాసులురెడ్డి, బిట్రగుంట చైతన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి పథకం వద్ద ఈఈ తిరుమలరావుకు పరిస్థితిని వివరిస్తున్న బీద గిరిధర్

రైల్వేస్టేషన్‌లో లిఫ్ట్ ఏర్పాటు పనులు

కావలి,జూలై20: స్థానిక రైల్వేస్టేషన్‌లో ఎట్టకేలకు అధికారులు లిఫ్ట్ మంజూరు చేశారు. బీజేపీతోపాటు పలు పార్టీల నేతలు, ప్రజాసంఘాల నాయకులు లిఫ్ట్ అవసరాన్ని తెలియచేస్తూ రైల్వే అధికారులకు ఎన్నోసార్లు వినతిపత్రాలు అందచేశారు. స్టేషన్‌ను ఆధునికీకరించినా లిఫ్ట్ ఏర్పాటు చేయకుండా వదిలివేశారు. దీంతో వృద్ధులు, దివ్యాంగులు ఒక ప్లాట్‌ఫాం నుంచి మరో ఫ్లాట్ ఫాం మీదకు మారాలంటే పుట్‌పాత్ వంతెన మెట్లు ఎక్కలేక ఇబ్బంది పడేవారు. ఈ విషయాన్ని రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఎట్టకేలకు లిఫ్ట్ మంజూరు చేశారు. దీంతో దాని నిర్మాణ పనులు చేపట్టారు.



రైల్వేస్టేషన్‌లో లిఫ్ట్ నిర్మాణానికి జరుగుతున్న పనులు

దొడ్డిదారిన చేర్చుకున్న మున్సిపల్ కార్మికులను తొలగించాలి

కావలి, జూలై20: స్థానిక పురపాలక సంఘంలో గత పాలకుల సిఫార్సులతో దొడ్డిదారిన ఆప్కాస్‌లో చేర్చుకున్న 27 మంది కార్మికులను తొలగించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు మల్లె అంకయ్య, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు యెల్లారి ఆదినారాయణ, తన్నీరు వెంకటేష్ డిమాండ్ చేశారు. జర్నలిస్ట్‌క్లబ్‌లో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. వాస్తవంగా పదవీ విరమణ చేసిన, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు, కొవిడ్ సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి డైలీ వేజస్ కింద పనిచేసిన కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే నేతల ఒత్తిడితో అక్రమంగా 27 మందిని చేర్చుకుని వారికి జీతాలు కూడా ఇస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయన్నారు. ఆ వివరాలను అడిగితే వాస్తవాలు చెప్పకుండా అధికారులు దాస్తున్నారని పేర్కొన్నారు. వారిపై విచారణ జరిపి వెంటనే తొలగించాలన్నారు. లేకపోతే ఉద్యమం చేపట్టాల్సి వస్తోందన్నారు. సమావేశంలో యూనియన్ నాయకులు గుంజి కిషోర్, యెండ్లూరి రవి, గుంజి అంకయ్య, వై. ప్రభావతి, బండారు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

సత్యవోలులో డీఎల్‌పీవో విచారణ

కొండాపురం, జూలై20: మండలంలోని సత్యవోలు సర్పంచిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు కందుకూరు డీఎల్‌పీవో శనివారం విచారణ నిర్వహించారు. సర్పంచు సాధారణ సమావేశాలను ఫోర్జరీ సంతకాలతో నిర్వహించడం, ఆరు నెలలకు ఒకసారి జరగాల్సిన పంచాయతీ సమావేశాన్ని నిర్వహించడంలేదంటూ సర్పంచి మాల్యాద్రిపై గ్రామానికి చెందిన ఉదయగిరి నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గద్దె రామక్రిష్ణ, ఐటీడీపీ జిల్లా బిట్-2 అధ్యక్షుడు మందపల్లి మాధవరావులు ఫిర్యాదుచేశారు. వారి ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులను డీఎల్‌పీవో విచారించారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందచేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



వార్డు సభ్యులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో క్రిష్ణమోహన్

పొగాకు సాగు పరిమితి పెంపుపై హర్షం

వలేటివారిపాలెం, జూలై 20 : 2024-25 సీజన్‌కు పొగాకు సాగు పరిమితి పెంపునకు విశేష కృషి చేసిన పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్‌కుమార్, వైస్ చైర్మన్ గుత్తా వాసుబాబు, ఈడీ శ్రీధర్‌బాబుకు అభినందనలు తెలియజేస్తున్నట్లు మండల రైతు నాయకులు గుర్రం లక్ష్మీనరసింహం తెలిపారు. అంతేకాక పొగాకు సాగు పరిమితి పెంచుతూ బోర్డు నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తునట్లు ఆయన తెలిపారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్


కొడవలూరు: పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

కొడవలూరు, జూలై 20: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. మండల కేంద్రమైన కొడవలూరులో పారిశుధ్య పనులను, గిరిజన బాలుర వసతి గృహాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తొలుత కొడవలూరులో వాటర్ ట్యాంక్‌వద్ద పారిశుధ్యం పరిశీలించి ప్రజలు రోగాల బారిన పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కాలువల్లో చెత్త తొలగింపు, తాగునీటి సరఫరా తదితర విషయాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ అధికారులు పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వసతిగృహాన్ని తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న వసతి సౌకర్యాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరుపట్టి, పలు రిజిష్టర్లను పరిశీలించారు. వంటగది, స్టోర్‌రూమ్, మరుగుదొడ్లు విద్యార్థుల గదులను ఆయన సందర్శించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మమేకమై వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట అధికారులు పెంచలయ్య, పిరిమళ, వసంతకుమారి, అంకయ్య, శైలేంద్రకుమార్ తదితరులున్నారు.

●**విడవలూరు:** స్థానిక కామాక్షి నగర్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో డ్రైనేజీ పనులు సక్రమంగా చేయాలని, వర్షాలు కురుస్తుండడంతో మురికి కాలువలను శుభ్రపర్చాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పీహెచ్‌సీ వైద్యులు, ఆశా వర్కర్లు, వైద్యాధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, కార్యదర్శి ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

వీఎస్‌యూ అభివృద్ధికి కృషి చేయాలి : టీఎన్‌ఎస్‌ఎఫ్

వెంకటాచలం, జూలై 20: విక్రమ సింహపురి యూనివర్సిటీ అభివృద్ధికి కృషిచేయాలని యూనివర్సిటీ ఇన్‌చార్జ్ వీసీ డాక్టర్ సారంగం విజయభాస్కర్‌రావును టీఎన్‌ఎస్‌ఎఫ్ మండలాధ్యక్షుడు నలబాలపు వెంకటాద్రి కోరారు. శనివారం వీఎస్‌యూలో ఇన్‌చార్జ్ వీసీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎన్‌ఎస్‌ఎఫ్ నేతలు పాల్గొన్నారు.

ఘనంగా చదరంగం దినోత్సవం


విద్యార్థులకు చెస్ బోర్డులు అందజేసిన దాతలు

బుచ్చిరెడ్డిపాళెం, జూలై 20: చదరంగం క్రీడ ఆడడం ద్వారా పిల్లల్లో సృజనాత్మక, నైపుణ్యం పెంపొందుతుందని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తిరివీధి సుబ్రమణ్యం అన్నారు. శనివారం బుచ్చి నగర పంచాయతీలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ చదరంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం రవి ఫ్యాన్సీ అధినేత ఎం రవికుమార్ విద్యార్థులకు చదరంగం బోర్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ మస్తానయ్య, ట్రెజరర్ నాగేంద్ర, పూర్వ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్వర్లు, సభ్యులు రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య అందించండి

● ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే ప్రశాంతి సూచన


బుచ్చిరెడ్డిపాళెం : విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం, జూలై 20: విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మినగల్లు జడ్పీ హైస్కూల్లో డీఈఓ జే.రామారావు, స్థానిక సర్పంచు బొర్రు పూజితతో విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ముందుగా వారు పాత స్కూలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో స్కూళ్లను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యకు ధీటుగా పిల్లలకు విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, ఎంపీపీ శ్రీనివాసులు, కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, ఎంఈఓలు దిలీప్‌కుమార్, వీవీ.రత్నం, హెచ్‌ఎం రామ్‌గోపాల్, రవీంద్ర, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, హరికృష్ణ, రాము, శశిదర్, సురేష్, మహేష్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

● **ఇందుకూరుపేట:** కొత్తూరు గుణపాటి సుబ్బరామిరెడ్డి, రుక్మిణమ్మ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో యువ నాయకుడు దువ్వూరు కల్యాణ్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావెళ్ల వీరేంద్రచౌదరి, చెంచుకిషోర్ యాదవ్, మునగాల రంగారావు, అవ్వారు ఏడుకొండలు, కైలాసం ఆదిశేషారెడ్డి, కైలాసం శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కసుమూరులో తగ్గిన భక్తుల రద్దీ

వెంకటాచలం, జూలై 20: నెల్లూరు బారా షాహిద్ దర్గా వద్ద జరుగుతున్న రొట్టెల పండుగ సందర్భంగా కసుమూరు మస్తాన్‌వలీ దర్గాకు శనివారం భక్తుల రద్దీ తగ్గింది. భక్తులు మస్తాన్ వలీ దర్గాను దర్శించుకుని ప్రార్థనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

CHANGE OF NAME/SURNAME

I, Gopalam Jayanth Kumar Reddy, S/o late G. Pattabhi Rami Reddy, Occupation: Farmer, shall henceforth be known as **GANESHAM JAYANTH KUMAR REDDY** son of late G. Pattabhi Rami Reddy, by virtue of this publication hereinafter.

Your's

GOPALAM JAYANTH KUMAR REDDY

Flat No. 202, Govinda Nilayam, 2nd Street, Rajagopalapuram, Nellore-524003. Cell No. 9652915569

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ M/s. Shriram Finance Ltd., Nellore-3 బ్రాంచి మేనేజర్ వారు ఇచ్చిన [illegible] ప్రకారం యావన్మందికి తెలుపునది Sri Maruboina Kondaiah S/o Tirupathi, Kolladinne, Bogolu, Mungamuru, S.P.S.R.Nellore District గారికి సంబంధించిన ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని [illegible]

SCHEDULE

[illegible] Nellore Urban Development Authority (NUDA) [illegible] F.L.P.No. 26/ 2021/1105/NUDA/DPMS [illegible] "Sri Lakshmi Narasimha Avenue" [illegible]

Perepi Venugopal, B.Com., B.L., Advocate, Tekkemitta, Nellore. Cell: 8374259528

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి : ఎస్‌ఐ


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్‌ఐ రామకృష్ణ

పొదలకూరు, జూలై 20: మాదక ద్రవ్యాలు, గంజాయి, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని స్థానిక ఎస్‌ఐ డి రామకృష్ణ, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్ సూచించారు. శనివారం పట్టణంలోని ఫంక్షన్ హాల్లో విజ్ఞాన్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్, మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే పరిణామాలపై అవగాహన కల్పించారు. గంజాయి, మత్తు పదార్థాలను తరిమికొట్టడంలో యువత, విద్యార్థులు భాగస్వామ్యం కావాలన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్నా, రవాణా చేస్తున్నా సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు లేదా 94407 00007 నెంబరు, లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళలు, బాలికలు ఎలాంటి ప్రమాదంలో ఉన్నా పైనెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం సుధాకర్‌రెడ్డి, కాలేజీ డైరెక్టర్ ఎం సుబ్బారెడ్డి, ఎన్‌వీ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ జీఎన్ రెడ్డి, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సుబ్బారావు, టీటీడీ విజిలెన్స్ డీఎస్పీ ప్రభాకర్‌గౌడ్, అకడమిక్ ఇన్‌చార్జ్ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ఎ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

బుచ్చిరెడ్డిపాళెం, జూలై 20: మండలంలోని రెడ్డిపాళెం గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు శనివారం సహరా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పలకలు, బలపాలు, పెన్నులు, పెన్సిళ్ళు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచు పి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. పేద విద్యార్థులకు సహరా సంస్థ అధ్యక్షుడు యజ్ఞానితోపాటు పలువురు దాతలు విద్యాసామాగ్రిని అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బ్రీజుకుమారి, ఉపాధ్యాయులు వేణుగోపాల్, సొసైటీ సభ్యులు రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

జనరల్ నోటీసు

నా క్లయింట్ అయిన **గూడవల్లి శ్రీనివాసరావు తండ్రి క్రిష్ణారావు,** డి.నెం.2-78బి, లామ్ పోస్టు, తాడికొండ మండలము, గుంటూరుజిల్లా అనువారు ఇచ్చిన వివరముల మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- నా క్లయింట్ ఈ క్రింది షెడ్యూలు దాఖలా అయిటం నెం.1,2,3,4,5,6 ఆస్తులను **బిక్కు వనితాదేవి తండ్రి లక్ష్మీనారాయణ,** త్యాగరాజనగర్, వేదాయపాళెం, నెల్లూరు సిటి అనువారి వద్ద నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొనినారు. సదరు బిక్కు వనితాదేవి గారు క్రింది షెడ్యూలు దాఖలా అయిటం నెం.1,2&3 ఆస్తులను సూరి విజయకుమార్ తండ్రి లేట్ వరదయ్య గారి వద్ద నుండి **రిజిష్టర్డు విక్రయపత్రం తేది:02-08-2019 డాక్యుమెంటు నెం.7639/2019** ద్వారా కొనుగోలు చేసినారని మరియు అయిటం నెం.4,5 & 6 ఆస్తులు **తూపిలి మంజుల భర్త రామచంద్రారెడ్డి** గారి వద్ద నుండి **రిజిష్టర్డు సెటిల్‌మెంటు పత్రం తేది:31-01-2023, డాక్యుమెంటు నెం.386/2023** ద్వారా సంక్రమించినవని, సదరు **తూపిలి మంజుల గారు** అయిటం నెం.4,5,6 ఆస్తులను **సూరి విజయకుమార్ తండ్రి లేట్ వరదయ్య** గారి వద్ద నుండి **రిజిష్టర్డు విక్రయపత్రం తేది: 02-08-2019 డాక్యుమెంటు నెం.7640/2019** ద్వారా కొనుగోలు చేసినారని, సదరు **సూరి విజయకుమార్ గారి** సోదరుడైన **సూరి తిరుపాలయ్య గారు** ఈ క్రింది షెడ్యూలు దాఖలా అయిటం నెం.1,2,3,4,5& 6 ఆస్తులను ఆరు (6) **డాక్యుమెంట్లు నెం.1928/ 2002, 1315/2003, 1318/2003, 1948/ 2002, 1929/2002, 1317/ 2003** ద్వారా కొనుగోలు చేసినారని, సదరు **సూరి తిరుపాలయ్య** గారు ఈ క్రింది షెడ్యూలు అయిటం నెం.1,2,3,4,5& 6 ఆస్తులను గురించి ఆయన జీవితకాలంలో ఒక **రిజిష్టర్డు వీలునామా తేది:03-07-2019 డాక్యుమెంటు నెం.289/2019** ద్వారా ఆయన తదనంతరం అయిటం నెం.1,2,3,4,5&6 ఆస్తులు ఆయన సోదరుడైన **సూరి విజయకుమార్** స్వాధీనం పొంది దాన, విక్రయ వినిమయాధికార సర్వ సంపూర్ణ హక్కులు కలిగి చెందవలెనని వ్రాసియున్నారు. సదరు **సూరి తిరుపాలయ్య** గారు తేది:18-07-2019న కాలము చేసినారని చెప్పుచున్నారు. మరియు ఈ క్రింది షెడ్యూలు దాఖలా అయిటం నెం.1,2,3,4,5& 6 ఆస్తులపై ఎటువంటి పరాధీనములు, అడుమానములు, అగ్రిమెంట్లు, లీజులు, జప్తులు, క్లయిమ్స్, కోర్టు వ్యవహారములు లేవని చెప్పుచున్నారు. కావున క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులపై ఎవ్వరికేని ఎటువంటి ఆక్షేపణలు వున్న ఈ పత్రికా ప్రకటన వెలువడిన తేది నుండి 10 రోజుల లోపల ఈ క్రింది అడ్రస్సుకు లిఖితపూర్వకముగా సరియగు ఆధారములతో తెలుపుకోవలసినది. తదుపరి వచ్చు ఆక్షేపణలు నా క్లయింట్‌ను బద్ధగించవు.

ఆస్థి షెడ్యూలు

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ యిలాకా ప్రస్తుతం నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ యిలాకా బుజబుజ నెల్లూరు సబ్-రిజిస్ట్రారులో చేరిన, వెంకటాచలం మండలంలోని కాకుటూరు గ్రామం పంచాయితీలో చేరిన చెముడుగుంట మజరా, **బురాన్‌పూర్ గ్రామం సర్వే నెం.207/5, 207/6రు, భూమిని లే-అవుట్ చేయబడిన ప్లాను దాఖలా ప్లాట్లులో**

1వ అయిటం: నెం.7రు ప్లాటులో తూర్పుపార్శం 33 అంకణములా 24 చదరపు అడుగులు లేక 266.66 చదరపు గజములు ఖాళీ స్థలమునకు హద్దులు: తూర్పు: బొగ్గవరపు శోభన్ గారి యీ ప్లాటులోని కొరవ స్థలము, దక్షిణం: లే అవుట్ రోడ్డు, పడమర: యీ ప్లాటులోని మిగతా స్థలము, ఉత్తరం: యితరుల ప్లాట్లు.

2వ అయిటం: నెం.9 ప్లాటులో పడమర పార్శం 32 అంకణములా 06 చదరపు అడుగులున్నూ మరియు నెం.10రు ప్లాటులో తూర్పుపార్శం 01 అంకణములా 18 చదరపు అడుగులున్నూ వెరశి 33 అంకణములా 24 చదరపు అడుగులు లేక 266.66 చదరపు గజములు ఖాళీ స్థలమునకు హద్దులు: తూర్పు: సూరి తిరుపాలయ్య గారి స్థలము, దక్షిణం: లే అవుట్ రోడ్డు, పడమర: నెం.10రు ప్లాటులోని కొరవ స్థలము, ఉత్తరం: యితరుల ప్లాట్లు.

3వ అయిటం : నెం.10రు ప్లాటులో మధ్య భాగం 33 అంకణములా 24 చదరపు అడుగులు లేక 266.66 చదరపు గజములు ఖాళీ స్థలముకు హద్దులు: తూర్పు: తాళ్ళూరు రవీంద్రబాబు గారి యీ ప్లాటులోని కొరవ స్థలం, దక్షిణం: లే అవుట్ రోడ్డు, పడమర: యీ ప్లాటులోని కొరవ స్థలము, ఉత్తరం: ఇతరుల ప్లాట్లు. పై 1,2,3 అయిటములు వెరశి విస్తీర్ణం 100 అంకణములు లేక 800 చదరపు గజములు ఖాళీ స్థలమున్నూ, యిందుకు సంబంధించిన మామూలు రాకపోకల వగైరాల యావత్తు యీజ్‌మెంట్ హక్కులతో సహా.

4వ అయిటం: నెం.8రు **ప్లాటులో పడమర పార్శం 19 అంకణములా 46 చదరపు అడుగులున్నూ మరియు నెం.9రు ప్లాటులో తూర్పు పార్శం 13 అంకణములా 50 చదరపు అడుగులున్నూ వెరశి 33 అంకణములా 24 చదరపు అడుగులు లేక 266.66** చదరపు గజములు ఖాళీ స్థలమునకు హద్దులు: తూర్పు: నెం.8రు ప్లాటులోని కొరవ స్థలము, దక్షిణం: లే అవుట్ రోడ్డు, పడమర: నెం.9రు ప్లాటులోని కొరవ స్థలము, ఉత్తరం: యితరుల ప్లాట్లు.

అయిటం నెం.5: నెం.7రు ప్లాటులో పడమర పార్శం 7 అంకణములా 70 చదరపు అడుగులున్నూ మరియు నెం.8రు ప్లాటు విస్తీర్ణం 45 అంకణములలో తూర్పు పార్శం 25 అంకణములా 26 చదరపు అడుగులున్నూ వెరశి 33 అంకణములా 24 చదరపు అడుగులు లేక 266.66 చదరపు గజములు ఖాళీ స్థలమునకు హద్దులు: తూర్పు: నెం.7 ప్లాటులోని కొరవ స్థలము, దక్షిణం: లే అవుట్ రోడ్డు, పడమర: నెం.8రు ప్లాటులోని కొరవ స్థలము, ఉత్తరం: యితరుల ప్లాట్లు.

అయిటం నెం.6: నెం.10రు ప్లాటులో పడమర పార్శం 12 అంకణములా 46 చదరపు అడుగులున్నూ మరియు నెం.11 ప్లాటులో విస్తీర్ణం 25 అంకణములా 06 చదరపు అడుగులున్నూ వెరశి 37 అంకణములా 52 చదరపు అడుగులు లేక 301.77 చదరపు గజములు ఖాళీ స్థలమునకు హద్దులు: తూర్పు: నెం.10రు ప్లాటు కొరవ స్థలము, దక్షిణం: లేఅవుట్ రోడ్డు, పడమర: 30 అడుగులు వెడల్పు గల లే అవుట్ రోడ్డు, ఉత్తరం: యితరుల ప్లాట్లు.

పై 4,5,6 అయిటములు వెరశి విస్తీర్ణం 104.38 అంకణములు లేక 835.10 చదరపు గజములు ఖాళీ స్థలమున్నూ యిందుకు సంబంధించిన మామూలు రాకపోకల వగైరా యావత్తు యీజ్‌మెంటు హక్కులతో సహా.

దామా భమరేశ్వర్, B.A., B.L., **టి.మణికంఠ,** M.Tech., M.L.,
అడ్వకేట్స్, రూమ్ నెం.11, ఫస్టు ఫ్లోర్, యస్.వి.యస్.కాంప్లెక్స్, ఆచారివీధి, నెల్లూరు-3. సెల్: 94405 68089, 86869 44859

సర్పంచి బూదూరు లక్ష్మికి అండగా ఉంటాం

● జనసేన నేత బొబ్బేపల్లి

ముత్తుకూరు, జూలై 20: వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజాప్రతినిధులను అణిచివేతకు గురిచేశారని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన నాయకుడు బొబ్బేపల్లి సురేష్ నాయుడు మండిపడ్డారు. ముత్తుకూరు సర్పంచి బూదూరు లక్ష్మిని శనివారం జనసేన పార్టీ నాయకులతో కలిసి ఆమెకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గిరిజన ప్రతినిధులపై వైసీపీ నాయకుల దౌర్జన్యానికి ముత్తుకూరు సర్పంచ్ ఉదంతం సాక్ష్యమన్నారు. ఈ విషయాలను పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్‌తో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు, వాణి భవానీ, రహీం, అశోక్, మస్తాన్, కిషోర్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచి ఆరోపణలు హాస్యాస్పదం

అక్రమ సంపాదనకు అలవాటుపడి అవినీతికి పాల్పడుతున్న ముత్తుకూరు సర్పంచి లక్ష్మీ ఇతరులపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని ముత్తుకూరు ఉపసర్పంచ్ కాకుటూరు అనితరెడ్డి, వైసీపీ నాయకులు అన్నారు. ముత్తుకూరులో శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పేద గిరిజనురాలిని అని చెప్పుకుంటూ సాటి గిరిజనుల స్థలాలను భయపెట్టి రిజిస్టర్ చేయించుకున్న ఘనత బూదూరు లక్ష్మీదన్నారు. లక్ష్మీకి తాము, తమ నాయకుడు మంత్రి కాకాణి, విష్ణువర్ధన్‌రెడ్డిలు తగిన ప్రాధాన్యత ఇచ్చామని, ఎప్పుడూ అగౌరవపరచలేదన్నారు. సర్పంచ్ లక్ష్మీ, వార్డు సభ్యుడు అబ్దుల్ షఫీవుల్లా అక్రమాలు, అవినీతిపై సమగ్ర విచారణ చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని, ఇందుకు సంబంధించి సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎమ్మెల్యే సోమిరెడ్డి, కలెక్టర్‌లకు వినతిపత్రాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండవరపు సుగుణ, నాయకులు సురేష్, ఎస్టీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌లో తప్పొప్పులు సరిచేసుకోండి

మనుబోలు, జూలై 20: ఆధార్ నమోదు కోసం ప్రభుత్వం గ్రామ పంచాయతీల వారీగా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో సుధాకర్ తెలిపారు. ఈనెల 23నుంచి 27వరకు మండలంలో ఐదురోజుల పాటు ఈ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఆటో కార్మికుడికి ఆర్థిక సాయం

కొడవలూరు, జూలై 20: నార్తు రాజుపాళెంకు చెందిన ఆటో కార్మికుడు చక్రి వెన్ను ఆపరేషన్ చేయించుకొని నెల్లూరు నగరంలో చికిత్స పొందుతున్నాడు. దీంతో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు కరకటి మలికార్జున రూ. 10వేల ఆర్థిక సహాయం శనివారం అందచేశారు. అనంతరం మాట్లాడుతూ టిఎన్‌టియూసీ ఆటో యూనియన్‌లో కార్మికులకు ఎలాంటి ఇబ్బందులున్నా ఆదుకుంటున్నామన్నారు.

నెల్లూరు సిటీ, రూరల్ కోవూరు, సర్వేపల్లి

ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

ఆర్టీసీ పార్శిల్ విభాగంలో 22న వేలం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఏపీఎస్ ఆర్టీసీ పార్శిల్ విభాగంలో గుర్తించలేని పార్శిల్‌ను ఈనెల 22వ తేదీన బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు కమర్షియల్ ఏటీఎం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు నగరంలోని ప్రధాన బస్టాండులో ఉన్న పార్శిల్ ఆఫీసు వద్ద వేలం పాట జరుగుతుందని పేర్కొన్నారు.




నెల్లూరు బారాషహీద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగకు భక్తులు పోటెత్తారు. ఈ క్రమంలో రెండు రోజులుగా అడపాదడపా కురిసిన వర్షాలకు దర్గా ప్రాంగణంలో, పోలీసు పరేడ్ గ్రౌండ్ సమీపంలో రోడ్డు పక్కన వర్షపు నీరు నిల్వ చేరింది. దీంతో భక్తులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. - స్టాఫ్ ఫొటోగ్రాఫర్

సమన్వయంతోనే రొట్టెల పండుగ విజయవంతం

● అభివృద్ధికి రూ.5 కోట్లు ఇచ్చిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు ● టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి


మాట్లాడుతున్న కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

నెల్లూరురూరల్, జూలై 20: ప్రపంచ ప్రఖ్యాతిగాంచి బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ విజయవంతానికి అందరి సహకారం అభినందనీయమని టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. శనివారం దర్గా వద్ద మీడియాతో మాట్లాడారు. రొట్టెల పండుగకు వచ్చిన భక్తులకు సహాయ, సహకారాలు అందించడంలో అన్ని శాఖల అధికారులు అద్భుతంగా పని చేశారని చెప్పారు. ఎక్కడా సమన్వయ లోపం రాకుండా అందరూ తోడ్పాటును అందించారని కొనియాడారు. అనుకున్న సంఖ్యకంటే ఎక్కువగా ఈ సారి రొట్టెల పండుగకు భక్తులు వచ్చారని తెలిపారు. ఎవరికి ఎక్కడ చిన్న ఇబ్బంది కూడా రానివ్వ కుండా తగు జాగ్రత్తలు తీసుకుని వచ్చిన భక్తులందరికీ వసతులు సమకూర్చామన్నారు. గత టీడీపీ హయాంలోనే రాష్ట్ర పండుగగా చంద్రబాబు ప్రకటించారని చెప్పారు. ఈసారి వర్చ్యువల్‌గా భక్తులందరితో ఆయన మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారన్నారు. దర్గా అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. చంద్రబాబు అభివృద్ధినే కోరుకుంటాడనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. జిల్లాకు చెందిన మంత్రులు, రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఎప్పటి కప్పుడు సూచనలు సలహాలు ఇస్తూ మెరుగైన సేవలు ప్రజలకు అందించేందుకు దోహదపడ్డార న్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ చైర్మన్ ఖాదర్‌బాషా, సయ్యద్‌సమీ, సాబీర్‌ఖాన్, షంషుద్దీన్ పాల్గొన్నారు.

దర్గాలో జనసేన నేతల ప్రత్యేక ప్రార్థనలు


ప్రార్థనలు చేస్తున్న జనసేన నాయకులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జూలై 20 : నగరంలోని బారాషహీద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగలో భాగంగా శనివారం జనసేన పార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సదర్భంగా జనసేన నాయకులు కిషోర్, నూనె మల్లికార్జునయాదవ్‌లు మాట్లాడుతూ సంకల్ప దీక్షతో సాగుతున్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సీఎం కావాలని గత నాలుగేళ్ల నుంచి రొట్టెలు పట్టుకొంటున్నామన్నారు. అందరి దేవుళ్ల దీవెనలతో పాటు ప్రకృతి సహకరించి పవన్ డిప్యూటీ సీఎం అయ్యారన్నారు. పవన్ మరిన్ని పదవులను అధిరోహించాలని, ప్రజారంజక పాలన అదించాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జమీర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయం

● జిల్లా అంధత్వ నివారణ సంస్థ ● మేనేజర్ డాక్టర్ శర్వాణి


రెడ్‌క్రాస్ శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ శర్వాణి

నెల్లూరు(వైద్యం), జూలై 20 : రెడ్‌క్రాస్ ద్వారా గ్రామీణ వైద్యుల ప్రాథమిక వైద్య సేవలు అభినందనీయమని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ శర్వాని అన్నారు. శనివారం బారాషహిద్ దర్గాలో రొట్టెల పండగలో రెడ్‌క్రాస్ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు భక్తులకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలను కొనియాడారు. ఈ నాలుగు రోజులు రోజుకు 500 మందికి పైగా రోగులకు వివిధ రకాల వైద్య సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ, ఆర్‌ఎంపీ జిల్లా నాయకులు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

దోషులను చట్టం ముందు నిలబెట్టాలి

నెల్లూరు(సిటీ), జూలై 20 : ఫోర్జరీ సంతకాల స్కాంలో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని చట్టం ముందు దోషులుగా నిలబెట్టాలని న్యాయవాది కాకు మురళీరెడ్డి కోరారు. శనివారం నెల్లూరులోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక, ప్రజా పోరాటాల వల్లే అవినీతి, అక్రమాలును ఆపగలమన్నారు. ఫోర్జరీ కుంభకోణంలో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినంత మాత్రాన సరిపోదని, అందులో సంబంధం ఉన్న అందరిని శిక్షించాలన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి దోషులను చట్టం ఎదుట నిలబెట్టాలన్నారు. ఇందులో విజిలెన్స్ విచారణ కూడా వేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

'పరిశోధన దారి'లో పుస్తకావిష్కరణ

నెల్లూరు(సాంస్కృతికం), జూలై 20 : డాక్టర్ లక్ష్మీసుహాసినీ డాక్టరేట్ కోసం చేసిన పరిశోధనలో ఎదురైనా అనుభవాలను 'పరిశోధన దారి'లో పేరుతో రచించిన పుస్తకాన్ని శనివారం భక్తవత్సలనగర్‌లో ఒక అపార్టుమెంటులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పెన్నా రచయితల సంఘం అధ్యక్షురాలు గోవిందరాజుల సీతాదేవి మాట్లాడుతూ ఈ పుస్తకంలో డాక్టర్ లక్ష్మీసుహాసినీ ఆమె అభ్యుదయ దృక్పథం తెలిపిందన్నారు. రచయితలు చంద్రలత, ఎస్. గాయత్రి, చేజర్ల వినయ, కరుణశ్రీ, సందడి అరుణ, టీ సులోచన, నజ్మా, తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అన్నదానం

నెల్లూరు(వైద్యం), జూలై 20 : నగరంలోని డైకస్‌రోడ్‌లో ఉన్న మియాని హోంలో అనాథ పిల్లలకు ప్రముఖ దంత వైద్యుడు డాక్టర్ ఆదర్శ్ జన్మదినం సందర్భంగా శనివారం అన్నదానం చేశారు. విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్, గౌరవాధ్యక్షుడు జయప్రకాష్, గోరంట్ల శేషయ్య, మియాని హోం నిర్వాహకులు సిస్టర్ రమ, అన్నపూర్ణ, మ్యాగీ, ఆరవ రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలో గుర్తిస్తే కుష్ఠువ్యాధిని నివారించవచ్చు

● జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి


సర్వే రికార్డులు పరిశీలిస్తున్న డాక్టర్ ఖాదర్‌వలి

నెల్లూరు(వైద్యం), జూలై 20 : కుష్ఠువ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేయవచ్చని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి పేర్కొన్నారు. నగరంలోని జేవీఆర్ కాలనీ, చంద్రమౌళినగర్, ఎన్‌బీటీ కాలనీలలో జరుగుతున్న కుష్ఠువ్యాధి సర్వేను శనివారం ఆయన పరిశీలించారు. అలాగే ఆయా ప్రాంతాల్లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇంటింటికి తిరిగి కుష్ఠువ్యాధి సర్వేను పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేనా భారతి, డాక్టర్ హిమదీప్తి, సిబ్బంది కొండాపురం వెంకటేశ్వర్లు, బీవీ సుబ్బయ్య, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ లావణ్యకు బంగారు పతకం


బంగారు పతకం అందుకుంటున్న డాక్టర్ లావణ్య

నెల్లూరు(వైద్యం), జూలై 20: జిల్లాలోని వెంకటాచలం మండలం చెముడుగుంటకు చెందిన ఎనెల్ ఆసుపత్రి చైర్మన్ కుంకాల దశరథ నాగేంద్రప్రసాద్ కుమార్తె, ప్రముఖ గుండె వైద్య నిపుణుడు డాక్టర్ కులారి నాగేంద్రప్రసాద్ సతీమణి కుంకాల లావణ్య చెన్నైలోని శ్రీరామచంద్రా మెడికల్ కళాశాలలో న్యూరాలజీ కోర్సు పూర్తి చేశారు. ఆ విభాగంలో ప్రతిభ చాటిన ఆమెకు శుక్రవారం ఆ వైద్య కళాశాలలో జరిగిన స్నాతకోత్సవంలో చండీగర్‌కు చెందిన అమిటి విశ్వవిద్యాలయం ఉపకులపతి సెల్వమూర్తి, శ్రీరామచంద్రా విశ్వవిద్యాలయం కులపతి వెంకటాచలం బంగారు పతకం అందజేశారు. నెల్లూరు నారాయణ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్, బెంగళూరు సెంట్ మార్థాస్ కళాశాలలో జనరల్ మెడిసిన్ (పీజీ) పూర్తి చేసిన ఆమె చెన్నై శ్రీరామచంద్రా వైద్య కళాశాలలో న్యూరాలజీ పూర్తి చేశారు. ప్రస్తుతం ఎనెల్ న్యూరాలజీ విభాగం వైద్యురాలిగా పని చేస్తున్నారు. ఆమె తోటి వైద్యులు శనివారం అభినందించారు.

నేడు ఆకాశవాణిలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య పరిచయ కార్యక్రమం

నెల్లూరు(సాంస్కృతికం), జూలై 20 : నెల్లూరు ఆకాశవాణి (రేడియో) కేంద్రంలో ఆదివారం ఉదయం 10 నుంచి 11 గంటలకు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పరిచయ కార్యక్రమం ప్రసారమవుతుందని ఆకాశవాణి ప్రోగ్రామ్ డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం తెలుగు పద్యాలు దారావాహిక కార్యక్రమంలో ప్రసారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆలిండియా రేడియో విశ్రాంత ఏడీజీ రేవూరు అనంత పద్మనాభరావు నిర్వహిస్తారని, శ్రోతలు అందరూ విని ఆనందించాలని పేర్కొన్నారు.

జనసేన వైపు మేధావుల చూపు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జూలై 20 : రాష్ట్రంలో మేధావి వర్గాలన్నీ జనసేన వైపు చూస్తు న్నాయని ఆపార్టీ లీగల్ సెల్ జనసేన అధ్యక్షుడు చదలవాడ రాజేష్ పేర్కొన్నారు. శనివారం నగ రంలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో అయన ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్ల ప్రజలకు సంపూర్ణమైన విశ్వాసం ఉందని, భవిష్యత్ తరాలకు పవన్ ఒక రోల్‌మోడల్ అని వాఖ్యానించారు. జిల్లాలో సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిలో నమోదు చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నూనె మల్లికార్జునయాదవ్, కిషోర్, న్యాయవాదులు శరత్, గురుకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా నృసింహుడి కల్యాణం


స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు

రాపూరు(డక్కిలి), జూలై 20: పెంచలకోన చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మీ సమేత నృసింహస్వామి కల్యాణం శనివారం కన్నుల పండువగా జరిగింది. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. సాయంత్రం తిరుచ్చి పల్లకీ సేవ చేపట్టారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏసీ సాగర్ బాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రోడ్డుకు మరమ్మతు చేపట్టాలి

విడవలూరు, జూలై 20: మండల పరిధిలోని వావిళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న రహదారి గుంతలమయంగా మారి స్థానికులకు ఇబ్బందికరంగా మారిందని జనసేన మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనాద్ తెలిపారు. టీడీపీ నాయకులు శివ, శ్రీనాద్‌లు శనివారం రోడ్డును పరిశీలించి వైసీపీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు ఇప్పటికైనా అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు.

షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాల దగ్ధం

మనుబోలు, జూలై 20: మండలంలోని అక్కంపేట గ్రామంలో చిట్టేటి చంద్రమోహన్ ఇంట్లో శనివారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధమయ్యా యి. మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా విద్యుత్ తీగల్లోంచి మంటలు రావడంతో ఆందోళనతో చంద్రమోహన్ దంపతులు బయటకు వచ్చి కేకలు వేశారు. స్థానికులు వచ్చి మంటలను అదుపుచేసే ప్రయత్నం చేశారు. అప్పటికే ఇంట్లో ఉన్న టీవీ, ఫ్యాను, మిక్సీ ఇతర వస్తువులన్నీ బూడిదైపోయానని బాధితులు తెలిపారు. ఈ ఘటన వలన సుమారు రూ. 40వేలు ఆస్తినష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కోవూరు, జూలై 20: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జనతా ఫౌండేషన్ అధ్యక్షుడు దాసరి ప్రసాద్ అన్నారు. శనివారం పడుగుపాడు గ్రామంలో ఫౌండేషన్ ప్రతినిధులు మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనతా ఫౌండేషన్ ప్రతినిధులు నరసింహ, మనోజ్, రాజీ, జనార్దన్, సుబ్బారావు, రవి, కిరణ్, రామమోహన్, రాజేష్, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

అంధకారంలో రాఘవరెడ్డి కాలనీ

బుచ్చిరెడ్డిపాళెం, జూలై 20: స్థానిక రాఘవరెడ్డి కాలనీలో మూడు రోజులుగా వీధి దీపాలు వెలగక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. గత మూడు రోజులుగా గాలి, వర్షానికితోడు వీధిలైట్లు వెలగకపోవడంతో రాత్రైతే మహిళలు వీధిలోకి వెళ్లాలంటే భయపడుతున్నారు. నగర కమిషనర్ తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

- మత్తుకు బానిసవుతున్న యువత
- తిరుపతి, పరిసరాల్లో ప్రమాదకరంగా పరిస్థితులు
- హైస్కూలు విద్యార్థులకూ అందుతున్న పొట్లాలు
- చోరీల నుంచీ హత్యల దాకా పెరుగుతున్న నేరాలు

పేట్రేగుతున్న గంజాయి బ్యాచ్‌లు



రెండున్నరేళ్లలో కేసుల వివరాలు

ఏడాది	కేసులు	నిందితులు	పట్టుబడిన గంజాయి
2022	72	207	527 కిలోలు
2023	108	489	1203 కిలోలు
2024	40	120	230 కిలోలు
మొత్తం	220	806	1960 కిలోలు

ప్రధాన పట్టణాల్లో యథేచ్ఛగా సంచారం

తిరుపతి సహా జిల్లాలోని ప్రధాన పట్టణాల నడిబొడ్డు నుంచీ శివార్ల దాకా గంజాయి బ్యాచ్‌లు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. చాటుగా కాస్తంత ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అక్కడ మకాం వేసి గంజాయి సేవిస్తున్న యువకులే కనిపిస్తున్నారు. ముళ్లపొదలు, చెట్లు గుబురుగా వున్న చోట్ల, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు మొదలుకుని స్మశానాల దాకా గుంపులు కట్టి అగుపిస్తున్నారు. మాసిన దుస్తులు, చింపిరి జుట్లతో మత్తులో జోగుతూ చూడడానికే భయం గొలిపేలా అనిపించే యువకులు తిరుపతిలోని పోష్ కాలనీల్లో కూడా ప్రత్యక్షమవుతున్నారు. ప్రశాంతతకు అలవాటు పడిన అలాంటి కాలనీవాసులను గంజాయి బ్యాచ్‌ల వాలకం భయపెడుతోంది. రైల్వే స్టేషన్లు, ఆర్టీసీ బస్టాండ్ల వద్ద రాత్రిళ్ళు మకాం వేసి ప్రయాణీకులను దోచుకోవడం, బెదిరించడం, దాడులకు దిగడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఈ ముఠాలను గత ఐదేళ్లలో అధికార పార్టీ నేతలు కొందరు చేరదీసి తమ దౌర్జన్యాలకు వాడుకుంటూ ప్రోత్సహించారన్న ఆరోపణలున్నాయి. అప్పట్లో అధికార పార్టీ నేతల అండతోనే గంజాయి బ్యాచ్‌లు ఎవరినీ లెక్కచేయని స్థితికి చేరాయనే ఆరోపణలు కూడా వున్నాయి.

పోలీసులు గుర్తించిన హాట్ స్పాట్‌లు

జిల్లావ్యాప్తంగా గంజాయి విక్రయాలు సాగించడంతో పాటు వినియోగించే హాట్ స్పాట్‌లను పోలీసు, సెబ్ విభాగాలు గుర్తించాయి.తిరుపతి నగరంలో.... కేశవాయన గుంట, జీవకోన, ఎస్టీ నగర్, బీటీఆర్ కాలనీ, డీబీఆర్ రోడ్డు, శ్రీదేవి కాంప్లెక్స్, బాలాజీ కాలనీ, పేరూరు, మార్కెట్ ఏరియా, మంగళం.శ్రీకాళహస్తిలో... ఏఎంపల్లి, ఎంఎం వాడ, రాజీవ్ నగర్, బాబూ అగ్రహారం, జైహింద్ కాలనీ.చంద్రగిరిలో....అగరాల,ఐతేపల్లి, రంగంపేట క్రాస్, కొంగరవారిపల్లి.గూడూరులో... గూడూరు అరుంధతివాడ, బస్టాండు, రైల్వే స్టేషన్, అండర్ బ్రిడ్జి.వెంకటగిరి పట్టణంలో పలు ప్రాంతాలు, బస్టాండు.నాయుడుపేట పట్టణంలోని పలు ప్రదేశాలు, బస్టాండు


తిరుపతి తిమ్మినాయుడు పాలెంలోని గోదాదేవి మార్గం పక్కన గంజాయి ముఠా మకాం వేసే ప్రదేశం


తిరుపతిలోని జీవకోన మొండోడి కోన వద్ద గంజాయి ముఠా మకాం వేసే ప్రదేశం

గంజాయి బ్యాచ్‌ల అరాచకాలు

- సత్యవేడులో గతేడాది గుజరీ దుకాణంలో దొంగతనానికి యత్నించిన వ్యక్తి అలికిడికి నిద్ర లేచిన యజమానిని హతమార్చి పరారయ్యాడు. నిందితుడు పట్టుబడ్డాక గంజాయి మత్తులో హత్యకు పాల్పడినట్టు విచారణలో వెల్లడైంది.
- రేణిగుంటలో గత నెల గంజాయి మత్తులో ఇద్దరు ఘర్షణకు దిగడంతో ఒకరు కత్తిపోట్లకు గురయ్యారు.
- సూళ్ళూరుపేటలో గంజాయి మత్తులో యువత వీధుల్లో బైక్‌లపై వేగంగా దూసుకెళుతూ ఈలలు, కేకలు వేస్తూ తిరుగుతుంటారు. ఇదివరకూ గంజాయి బ్యాచ్‌లు పరస్పరం కత్తులతో దాడులు చేసుకున్న ఘటనలు రెండు మూడు సార్లు జరిగాయి.
- నాయుడుపేట పట్టణం బీడీ కాలనీలో ఇటీవల గంజాయి మత్తులో ఓ యువకుడు బీరు బాటిల్‌తో మరో యువకుడిపై దాడికి పాల్పడ్డాడు.
- తిరుపతి ఆర్టీసీ బస్టాండులో రోజూ కనీసం 500 ద్విచక్ర వాహనాలు పార్కు చేస్తుంటారు. పనులపై బయట ప్రాంతాలకు వెళ్ళి రాత్రిళ్ళు తిరిగొచ్చి బైక్‌లు తీసుకుని ఇళ్ళకు వెళుతుంటారు. అయితే ఇందులో కనీసం వందమందైనా గంజాయి బ్యాచ్‌ల బాధితులున్నారని బస్టేషన్ అధికారులే చెబుతున్నారు. గంజాయి మత్తులో రాత్రిళ్ళు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, ప్రయాణీకులపై దాడులకు దిగడంతో పాటు బ్యాగులు, నగదు కూడా గుంజుకుంటున్న పరిస్థితులు వున్నాయని చెబుతున్నారు.
- ఏర్పేడు వ్యాసాశ్రమం సమీపాన రెండు నెలల కిందట గంజాయి మత్తులో యువకులు పరస్పరం దాడులకు దిగి ఘర్షణ పడ్డారు.
- శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ వద్ద గతేడాది గంజాయి మత్తులో కొందరు యువకులు ఇద్దరు ప్రయాణీకుల నుంచీ సెల్‌ఫోన్లు లాక్కుని పరారయ్యారు.
- తిరుపతి మంగళంలో ఇటీవల గంజాయి సేవించిన ఇద్దరు యువకులు రోడ్డుపైకి చేరి వాహనాలను అడ్డుకున్నారు. ఓ విద్యా సంస్థ బస్సుపై రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. బస్సులో పిల్లలపై దాడికి యత్నించారు. పోలీసులు అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేశారు.

తిరుపతి, జూలై 20 (ఆంధ్రజ్యోతి): గంజాయికి అలవాటు పడ్డ బ్యాచ్‌లు జిల్లాలో పెట్రేగిపోతున్నాయి. మత్తులో చిన్న పాటి చోరీలు మొదలుకుని హత్యల దాకా తెగబడుతున్నాయి. తమలో తాము ఘర్షణలకు దిగడంతో పాటు దారిన వెళ్ళే జనంపైనా, వాహనాలపై కూడా దౌర్జన్యాలకు దిగుతూ భయోత్పాతం సృష్టిస్తున్నాయి. పోలీసు, సెబ్ విభాగాలు ఎంతసేపూ గంజాయి అక్రమ రవాణాకు సంబంధించిన కేసులు నమోదు చేసి చేతులు దులుపుకోవడం తప్పితే గంజాయి సేవించి నేరాలకు అలవాటుపడుతున్న ముఠాలపై దృష్టి సారించడం లేదు. రెండు మూడేళ్ళుగా హైస్కూలు స్థాయి విద్యార్థులు, ఆ వయసు పిల్లలు కూడా గంజాయికి అలవాటు పడుతుండడం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. ఏడాదిగా ఆ జాబితాలో బాలికలు సైతం చేరుతుండడం కలవరం కలిగిస్తోంది. గత ఐదేళ్ళుగా గంజాయి రవాణా, విక్రయాలు, వినియోగాన్ని నిరోధించే విషయంలో సంబంధిత యంత్రాంగాలు నిర్లక్ష్యం వహించిన పర్యవసానం ఇపుడు జిల్లాను ప్రమాదం వైపు నెట్టేస్తోంది.

ప్రమాద ఘంటికలు

తిరుపతిలో గంజాయి సేవిస్తున్న వారి సంఖ్య 4 వేల దాకా వుంటుందని అంచనా. వీరిలో హైస్కూలు స్థాయి విద్యార్థులు కూడా వున్నారని సమాచారం. చంద్రగిరిలో విద్యాసంస్థలు అధికంగా వుండడంతో విద్యార్థులు, యువకులు వందలసంఖ్యలో గంజాయి మత్తుకు అలవాటు పడ్డారనే సమాచారం వుంది. గంజాయి తరలిస్తూ పోలీసులకు పట్టుబడిన వారిలో పలువురు విద్యార్థులు కూడా వున్నట్టు గుర్తించారు. చంద్రగిరిలో హైస్కూలు బాలికకు కొందరు గంజాయి అలవాటు చేశారని తల్లిదండ్రులే పోలీసులకు ఫిర్యాదు చేయడం, దానిపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సైతం స్పందించి ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. రేణిగుంటలో వ్యసనపరుల సంఖ్య 200 వుండగా అందులో హైస్కూలు విద్యార్థులు కూడా వుండడం కలవరం కలిగిస్తోంది. ఓ విద్యార్థి గంజాయి కూర్చిన సిగరెట్ తాగుతుండగా పోలీసులు పట్టుకుని తల్లిదండ్రులకు సమాచారమిచ్చి కౌన్సిలింగ్ ఇచ్చిన సంఘటన జరిగింది. గంజాయి సేవిస్తున్న కారణంగా ఇటీవల ప్రైవేటు పాఠశాలలు కొందరు విద్యార్థులకు టీసీలు ఇచ్చి ఇళ్ళకు పంపించడం, దీనిపై పిల్లల తల్లిదండ్రులు గొడవకు దిగిన ఉదాహరణలూ వున్నాయి. ఈ పరిణామాలను ప్రమాద ఘంటికలుగా పరిగణించి తక్షణం నియంత్రణా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత పోలీసు, సెబ్ విభాగాలపై వుంది. రవాణాను, విక్రయాలను అరికట్టడంతో పాటు వినియోగిస్తున్న వారిపైన, వారి కదలికలపై దృష్టి పెట్టి కఠినంగా నియంత్రించాల్సిన అవసరముంది.

గంజాయి మత్తులో చేసిన నేరాలపై 12 కేసులు

గత రెండున్నరేళ్ళలో గంజాయి మత్తులో హత్యలు, హత్యా యత్నాలు, దాడులు, ఘర్షణలకు పాల్పడిన ఘటనలపై జిల్లావ్యాప్తంగా 12 కేసులు నమోదయ్యాయి. గంజాయి సేవించి ఆ మత్తులో చిన్నపాటి గొడవలు, ఘర్షణలు, దౌర్జన్యాలకు దిగిన ఘటనలు అసంఖ్యాకంగా వున్నాయి. అయితే వాటిపై చాలావరకూ పోలీసులకు ఫిర్యాదులు అందడం లేదు. అందినా కేసులు నమోదు కావడం లేదు. నమోదైన 12 కేసులే నేరాల్లో గంజాయి పాత్ర ఏ పాటిదో తేటతెల్లం చేస్తున్నాయి.

ఈ సర్కిళ్ళలో గంజాయి కేసులు అధికం

గత రెండున్నరేళ్ళలో నమోదైన కేసులను పరిశీలిస్తే 2022లో అత్యధికంగా సూళ్ళూరుపేటలో 15, గూడూరులో 14 చొప్పున నమోదయ్యాయి. ఆ ఏడాది సెబ్ విభాగం పెట్టిన మొత్తం 37 కేసుల్లో 29 కేసులు ఈ రెండు సర్కిళ్ళలోనే వుండడం గమనార్హం. 2023లో కూడా గూడూరులో 20, సూళ్ళూరుపేటలో 10 చొప్పున అత్యధికంగా కేసులు నమోదు చేశారు. ఒడిశా, ఛత్తీస్ ఘడ్, ఉత్తరాంధ్రలోని విశాఖ తదితర ప్రాంతాల నుంచీ అక్రమంగా చెన్నైకి తరలించే క్రమంలో గూడూరు, సూళ్ళూరుపేట సర్కిళ్ళలో గంజాయి ఎక్కువగా పట్టుబడుతోంది.

గంజాయి బ్యాచ్‌ల అడ్డాలు

తిరుపతిలో మంగళం బీటీఆర్ కాలనీ సమీపం, చంద్రబాబు కాలనీ, వెంకటేశ్వర కాలనీ, మిట్ట గాంధీపురం స్మశానం సమీప ప్రాంతాల్లో గంజాయి బ్యాచ్‌లు తరచూ మకాం వేసి గంజాయి సేవిస్తూ వుంటాయి.జీవకోన ప్రాంతం మొండోడి కోన వద్ద గంజాయి బ్యాచ్ తరచూ మకాం వేస్తుంటుందని, అక్కడే గంజాయి సేవిస్తుంటూందని స్థానికులు చెబుతున్నారు.జీవకోన మున్సిపల్ వాటర్ ట్యాంక్ సమీపంలోని స్మశానం వద్ద నిత్యం పలువురు గుంపులు గుంపులుగా గంజాయి, మద్యం సేవిస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో ఎక్కడ చూసినా మద్యం సీసాలే కనిపిస్తున్నాయి.రుయా ఆస్పత్రి ఎదుట అలిపిరి వెళ్ళే మెయిన్ రోడ్డుకు ఇరువైపులా యాచకులు నిత్యం గంజాయి మత్తులో తూలుతూ కనిపిస్తుంటారు. కొందరు యువకులు ఇక్కడికే వచ్చి వారికి గంజాయి విక్రయించి వెళుతుంటారు. ఆ ప్రాంతంలోని కొన్ని బడ్డీషాపుల్లో కూడా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలున్నాయి.

ఈ ఏడాదిలో కేసులు ఎందుకు తగ్గాయంటే...

ఈ ఏడాదిలో పోలీసు, సెబ్ విభాగాలు నమోదు చేసిన గంజాయి కేసుల సంఖ్య చాలా తక్కువగా వున్నాయి. గత ఫిబ్రవరి నుంచీ మే నెలాఖరు వరకూ గంజాయి కేసులు నమోదు చేయవద్దని ఉన్నత స్థాయి నుంచీ మౌఖిక ఆదేశాలు వచ్చినట్టు సమాచారం. ఎన్నికల సమయం కావడంతో గంజాయి పట్టుబడితే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, ఎన్నికల్లో అధికార పార్టీపై ప్రభావం చూపుతుందన్న కారణంగా ఈ ఆదేశాలు వెలువడినట్టు తెలిసింది. అందువల్లే ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ నమోదైన కేసుల సంఖ్య గత రెండేళ్ళతో పోలిస్తే చాలా తక్కువగా వుంది.

సర్పాల సయ్యాట





గూడూరు తహసీల్దారు కార్యాలయ సమీపంలో శనివారం సాయంత్రం రెండు పాములు సయ్యాట లాడుతూ కన్పించాయి.మీ సేవ కార్యాలయ ఆవరణలో గంటకు పైగా రెండు పాములు ఒకదానితో ఒకటి పెనవేసుకుని పెనుగులాడుతుండడాన్ని వెలుగు, తహసీల్దారు కార్యాలయాల సిబ్బంది గమనించారు. అయితే కార్యాలయాల ఆవరణలో ఇలా విషసర్పాల సంచారంపై వారంతా భయాందోళనకు లోనవుతున్నారు. - గూడూరు

జేసీగా శుభం బన్సల్

తిరుపతి కమిషనర్‌గా మౌర్య


శుభం బన్సల్

తిరుపతి(కలెక్టరేట్)/తిరుపతి, జూలై 20(ఆంధ్రజ్యోతి): తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా శుభం బన్సల్ మరోసారి నియమితులయ్యారు. ప్రస్తుతం మన్యం జిల్లాలోని సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్‌గా పనిచేస్తున్న శుభం బన్సల్ గత యేడాది డిసెంబరు 23 నుంచి మార్చి 16 వరకు తిరుపతి జేసీగా పనిచేశారు.మూడు నెలల్లోనే శాప్ ఎండీగా బదిలీపై వెళ్లారు.తిరిగి శ్రీవారి పాదాల చెంత జేసీగా పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.కాగా ప్రస్తుత జేసీ హెచ్ఎం ధ్యానచంద్ర విజయవాడ నగర పాలకసంస్థ కమిషనర్‌గా బదిలీ అయ్యారు.ఎన్నికల సమయంలో తిరుపతికి వచ్చిన తాను సీనియర్ అధికారుల నుంచి ఎంతో నేర్చుకున్నానని ధ్యానచంద్ర చెప్పారు.తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నారపురెడ్డి మౌర్య నియమితులయ్యారు.కర్నూలు జాయింట్ కలెక్టర్‌గా ఉన్న ఆమె తిరుపతి కమిషనర్‌గా బదిలీపై రానున్నారు.2020 బ్యాచ్‌కు చెందిన మౌర్యకు గత ఏడాది ఏప్రిల్లోనే తిరుపతి కమిషనర్‌గా అవకాశం వచ్చింది. ప్రసూతి సెలవులో ఉన్న ఆమెను తిరుపతి కమిషనర్‌గా అప్పటి వైసీపీ ప్రభుత్వం నియమించింది. అయితే చివరి నిమిషంలో ఆ ఉత్తర్వులను రద్దు చేస్తూ హరితను కమిషనర్‌గా నియమించింది. కొత్త ప్రభుత్వంలో ఏడాది తర్వాత మళ్లీ తిరుపతి కమిషనర్‌గా ఆమెకు అవకాశం దక్కడం గమనార్హం.కాగా ప్రస్తుత కమిషనర్ అదితిసింగ్ కడప జాయింట్ కలెక్టర్‌గా బదిలీఅయ్యారు.దాదాపు 6 నెలలు పాటు కమిషనర్‌గా విధులు నిర్వర్తించిన ఆమె వచ్చీరాగానే దొంగ ఓట్ల ఏరివేతపై పెద్ద కసరత్తు చేశారు. ఎన్నికల నిర్వహణ లోనూ క్రియాశీలకంగా పనిచేశారు.


మౌర్య

రేపటినుంచి పాఠశాలల్లో శిక్షా సప్తాహ్

తిరుపతి(విద్య), జూలై 20: జాతీయ విద్యావిధానం 4వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం నుంచి ఈనెల 28వ తేదీ వరకు అన్ని పాఠశాలల్లో శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈమేరకు సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్ తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యాభివృద్ధి చేయడమే ఆశయంగా కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసిందన్నారు. విజయవంతంగా నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులను భాగస్వాములను చేయాలని సూచించారు. తొలి రోజైన 22న స్థానిక వనరులతో బోధన అభ్యసన సామగ్రి ప్రదర్శన. 23న అభ్యసన, సంఖ్యా శాస్త్ర నైపుణ్యాల అభివృద్ధికి సమాజ భాగస్వామ్యంపై అవగాహన. 24న క్రీడా పోటీలు. 25న సాంస్కృతిక కార్యక్రమాలు. 26న సాంకేతిక విద్యపై ఆసక్తిని కల్పించడం. 27న పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యం, అమ్మకు అంకితం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 28న స్థానికులు, పేరెంట్స్ కమిటీలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాలతో సహపంక్తి భోజనం ఉంటాయి.

రేణిగుంట సబ్ రిజిస్ట్రార్‌పై కేసు

రేణిగుంట,జూలై 20: రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ శోభారాణిపై కేసు నమోదయ్యింది.రిజిస్ట్రార్ కార్యాలయం లో స్టాంపుల ద్వారా వచ్చిన రూ.21.51 లక్షల సొమ్మును ప్రభుత్వ ట్రెజరీకి చెల్లించకపోవడం గుర్తించిన జిల్లా రిజిస్ట్రార్ కమలాకర్ గతంలో సబ్ రిజిస్ట్రార్ శోభారాణితో పాటు సీనియర్ అసిస్టెంట్ షాబుద్దీన్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.అంతేకాకుండా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిధుల దుర్వినియోగంపై రేణిగుంట అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఈనెల 16న ఫిర్యాదు చేశారు.దీంతో సబ్ రిజిస్ట్రార్ శోభారాణి,సీనియర్ అసిస్టెంట్ షాబుద్దీన్‌పై కేసు నమోదయ్యింది.

శ్రీకాళహస్తీశ్వర ఆలయ భూములకు వేలంపాట

నాయుడుపేటటౌన్, జూలై20: శ్రీకాళహస్తీశ్వర, వేణుగోపాలస్వామి ఆలయాలకు సంబంధించిన భూములకు శనివారం దేవదాయశాఖ అధికారులు వేలంపాట నిర్వహించారు. ఈ ఆలయాలకు సంబంధించిన భూమి నాయుడుపేట-శ్రీకాళహస్తి బైపాస్‌రోడ్డు సమీపంలో ఆలయాల కాంప్లెక్స్ వెనుక ఉన్న 60 సెంట్ల భూమికి శనివారం దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విన్నమాలలోని ఆలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహించారు. నెలకు లక్ష రూపాయలకు అరవభూమి శ్రీనివాసులురెడ్డి దక్కించుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఈవో కేవీ ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన



వెంకటగిరి, జూలై 20 : పట్టణంలోని కోళ్లఫాం, రైల్వేస్టేషన్ సమీపంలోని అంగన్ వాడీ కేంద్రాలను నియోజక వర్గ టీడీపీ వర్కింగ్ పెసిడెంట్ కురుగొండ్ల లక్ష్మీసాయిప్రియ శనివారం సందర్శించారు. పౌష్టికారం సక్రమంగా అందుతుందా లేదా అని తెలుసుకొన్నారు. పిల్లల ఆలనాపాలన చూసుకోవాల్సిన బాధ్యత కేంద్రాల్లోని సిబ్బందిపై వుందన్నారు. ఇంకా ఆమె కృషివిజ్ఞాన కేంద్రం, నిమ్మ, చీనీ పరిశోధన కేంద్రాలను సందర్శించి రైతులకు సాంకేతికతను అందించాలని ఆమె శాస్త్రవేత్తలకు విజ్ఞప్తి చేశారు. పంటల సాగులో మెలకువలు రైతులకు నేర్పించాలన్నారు. కార్యక్రమంలో వెంకటగిరి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షుడు కేవీకే ప్రసాద్ నాయుడు, మున్సిల్ మాజీ వైస్‌ఛైర్మన్ బీరం రాజేశ్వరరావు, వడ్లపూడి విజయకుమార్ పాల్గొన్నారు.

చెరువుల వేలం పాటల కోసం ప్రతిపాదనలు

ఓజిలి, జూలై 20 : ఓజిలి మండలంలో ఎంపిక చేసిన చెరువులకు వేలం పాటలు నిర్వహించేందుకు డివిజనల్ పంచాయతీ అధికారుల అనుమతి కోసం పంపించామని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. గతంలో జరిగిన చెరువుల వేలం పాటలు 2024 జూన్ నెలతో ముగిశాయన్నారు. 2024-25కు సంబంధించిన కొత్త ఫసలీ నేపథ్యంలో ఆయా చెరువులకు వేలం పాటలు నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందుకోసం ఈవోపీఆర్‌డీ మోహన్ ద్వారా అన్ని వివరాలతో కూడిన నివేదికలను కూడా సిద్ధం చేశామన్నారు. అధికారుల నుంచి అనుమతి వచ్చిన తరువాత చెరువుల వేలం పాటల ప్రక్రియను ప్రారంభించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

వాయిదాపడిన కోట మండల సమావేశం

కోట, జూలై 20 : కోట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కోరం లేక శనివారం వాయిదాపడింది. మండలంలోని 21 పంచాయతీలలో 16 మంది ఎంపీటీసీలు ఉన్నారు. అందులో కేశవరం ఎంపీటీసీ లక్ష్మమ్మ చనిపోయి ఉండగా, 15 మంది ఎంపీటీసీలు ఉన్నారు. అయితే సర్వసభ్య సమావేశానికి టీడీపీకి చెందిన ముగ్గురు ఎంపీటీసీలు, వైసీపీకి చెందిన ఒక ఎంపీటీసీ మాత్రమే హాజరయ్యారు. నలుగురు సభ్యులతో కోరం లేకుండా పోయింది. అంతేకాకుండా ఎంపీపీ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు ఎవరూ రాలేదు. ఆయా సభ్యులందరూ వైసీపీకి చెందిన వారు కావడం విశేషం. దీంతో ఎంపీడీవో శంకరయ్య సభను వాయిదా వేశారు.

నిత్యావసరాలను తక్కువ ధరకు అందించేలా చర్యలు

చిల్లకూరు, జూలై 20: నిత్యావసర వస్తువులను పేదలకు మార్కెట్ ధర కంటే తక్కువ ధరలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తహసీల్దారు శ్రీనివాసులు అన్నారు. శనివారం రైస్ మిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్, హోల్‌సేల్ కిరాణా మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రాన్ని టీడీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ కిలో కందిపప్పు రూ. 160, కిలో బియ్యం రూ. 48, కిలో స్టీమ్‌రైస్ రూ.49కి అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో చిల్లకూరు పట్టాభిరామిరెడ్డి, కొండా రామచంద్రారెడ్డి, దాసరి రాము, బెల్లంకొండ రాజేంద్ర, వెంకటరమణయ్య, చిన్నయ్య, డీటీ మస్తానయ్య, వీఆర్‌వో రమణయ్య పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న జడ్జి షమ్మీపర్వీన్‌సుల్తానాబేగం

గూడూరు అర్బన్, జూలై 20: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మీపర్వీన్ సుల్తానా బేగం అన్నారు. శనివారం స్థానిక ఎస్‌కేఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగివుండాలన్నారు. విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకుని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ద్విచక్రవాహనాలను నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తి సులోచనారాణి, ఎస్‌ఐ సుబ్రమణ్యంరాజు, న్యాయవాదులు పాల్గొన్నారు.

రొయ్యల గుంటల్లో మత్స్యశాఖ అధికారులు తనిఖీలు



వైట్‌స్పాట్‌కు గురైన రొయ్యలను పరిశీలిస్తున్న మత్స్యశాఖ డీఎఫ్‌వో నాగరాజు, అధికారులు

కోట, జూలై 20 : కోట మండలం సిద్ధవరం, దొరువుకట్ట, ఉత్తమ నెల్లూరు గ్రామాల్లో ఉన్న రొయ్యల గుంటలను, అందులోని రొయ్యలను మత్స్యశాఖ డీఎఫ్‌వో నాగరాజు, ఏడీ, ఎఫ్‌డీవోలు పరిశీలించారు. శనివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన టైగర్ రొయ్యకు వైట్‌స్పాట్ అన్న వార్తకు మత్స్యశాఖ అధికారులు స్పందించారు. ఆయా గ్రామాల్లోని రొయ్యల గుంటల్లో వైట్‌స్పాట్‌కు గురై చనిపోయిన రొయ్యలను పరిశీలించారు. ఆక్వారైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. వాతావరణంలో మార్పుల వల్లకూడా ఈ వైట్‌స్పాట్ వైరస్ రొయ్యలకు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఇందుకు సంబంధించిన నమూనాలను కూడా సేకరించి ఈ ల్యాబ్‌లకు పంపుతామన్నారు. రొయ్యల గుంటలను శుభ్రం చేయని కారణంగా కలుషితాలు నీటిలో కలవడంవల్ల కూడా వైట్‌స్పాట్ ప్రబలే అవకాశం ఉందన్నారు. వీటన్నింటిని పరిశీలించేందుకు అధ్యాయన బృందం వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాలకు రానున్నట్లు డీఎఫ్‌వో నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీవోలు రెడ్యానాయక్, రఘు, మత్స్యశాఖ ప్రతినిధులు ఉన్నారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

పెళ్లకూరు, జూలై 20: మండలంలోని సచివాలయాల్లో నిర్వహించే ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అన్నపూర్ణరావు తెలిపారు. 23న తాళ్వాయిపాడు, 24న చావాలి, 25 శిరసనంబేడు, 26 చెంబేడు, 27న పుల్లూరు సచివాలయల్లో కొత్తగా ఆధార్ నమోదు, ఇంటి చిరునామా, మొబైల్ నెంబర్, వేలి ముద్రలు తదితర వాటికి ఈ కేంద్రాలను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ విజయమ్మ ఉన్నారు.

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

వెంకన్నపాళెం పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

కోట : వెంకన్నపాళెం ప్రాథమిక పాఠశాలను శనివారం ఎంఈవో మస్తానయ్య తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. హెచ్‌ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు మహ్మద్‌రఫ్బీ, సులోచనరాణి పాల్గొన్నారు.

22 కేజీల గంజాయి పట్టివేత

గూడూరు, జూలై 20: ఆటోలో తరలిస్తున్న 22 కేజీల గంజాయిని, ముగ్గురు నిందితులను పట్టుకున్నట్లు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి వెల్లడించారు. శనివారం స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం నాగపట్నం జిల్లాకు చెందిన రామకృష్ణన్, సతీష్‌కుమార్, మదురైజిల్లాకు చెందిన ఆనందకుమార్ శనివారం ఒరిస్సా నుంచి 22 కేజీల గంజాయిని కొనుగోలు చేసి గూడూరులో రైలు దిగారన్నారు. అక్కడినుంచి ఆటోలో పోటుపాళెం జాతీయరహదారి వద్దకు చేరుకుని అక్కడ నుంచి చెన్నైకు లారీలో వెళ్లేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. అదే సమయంలో వాహనాల తనిఖీ చేస్తున్న రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్‌ఐ మనోజ్‌కుమార్ అనుమానంగా ఉన్న ఆ ముగ్గురు వ్యక్తులను గమనించి వారి వద్ద ఉన్న సూట్‌కేసును తనిఖీ చేయగా గంజాయి దొరికిందన్నారు. నిందితుల నుంచి రూ. 2.50 లక్షల విలువచేసే 22 కేజీల గంజాయిని, 3 సెల్‌ఫోన్‌లను, రూ. 2,050 నగదును స్వాధీనం చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో సీఐ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్‌ఐ మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.



పట్టుబడిన గంజాయి, నిందితులతో డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి

బాధ్యతగా లేకపోతే చట్టపరమైన చర్యలు : కలెక్టర్

నాయుడుపేట, జూలై20: విధులను బాధ్యతగా నిర్వహించకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ వెంకటేశ్వర్ హెచ్చరించారు. నాయుడుపేట ఎల్‌ఏ సాగరంలోని బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను శనివారం ఆయన పరిశీలించారు. గత ఆదివారం రాత్రి గురుకులంలోని 128 మంది విద్యార్థులు విషాహారంతో తీవ్ర అస్వస్థతకు గురైన విషయం విదితమే. గురుకులంలో కనీస మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం లేకపోవడంతో అంటువ్యాధులు ప్రబలిన విషయాన్ని ఉన్నతాధికారులు గుర్తించారు. కలెక్టర్ వెంకటేశ్వర్ తరగతి గదులను, వసతి గృహ గదులను, వంటగది, డైనింగ్‌హాల్, మరుగుదొడ్లు, స్నానపుగదులు, డ్రైనేజీను పరిశీలించారు. వారంరోజులలోపు అన్ని మరమ్మతుల పనులను పూర్తిచేయాలని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. సోమవారం నుంచి ఇంటర్మీడియట్, పదోతరగతి విద్యార్థులకు విద్యాభ్యాసాల బోధనలు చేపట్టాలన్నారు. ప్రిన్సిపాల్ దాదాపీర్, సిబ్బందితో మాట్లాడి విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని, ఇలాంటి పరిస్థితులు పునరావృతమైతే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఆయన వెంట మున్సిపాల్ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, ఆర్‌ఐ సాయి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



గురుకులంలో మరమ్మతుల పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

ప్రతి ఎకరాకు తెలుగుగంగ నీరు అందిస్తాం

ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

బాలాయపల్లి, జూలై 20: ప్రతి ఎకరాకు తెలుగు గంగ నీరు అందిస్తామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శనివారం వెలుగు కార్యాలయ సమావేశ భవనంలో మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రేణుకాసాయి మాట్లాడుతూ జేజేఎం కింద 69పనులకు ప్రతిపాదనలు పంపగా రూ.4.97 కోట్ల నిధులు కావాల్సి ఉందన్నారు. వెంగమాంబపురం ఎంపీటీసీ చంద్రమౌళి మాట్లాడుతూ అక్కసముద్రంలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన నీటి ట్యాంక్‌ను వినియోగంలోకి తీసుకురావాలని కోరడంతో స్పందించిన ఏఈ రెండ్రోజుల్లో వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు. ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అలిమిలి, మన్నూరు, కయ్యూరు సచివాలయాల నిర్మాణానికి సరఫరా చేసిన వేల బస్తాల సిమెంటు మాయమయ్యాయని ప్రతి సమావేశంలో అడుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యే స్పందించి విచారించి రికవరీకి ఆదేశించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని మల్లెమాల, కోటంబేడు, సంగవరం, మేల్చూరు ఇంకా పలు గ్రామాలకు తెలుగంగ నీరు కావాలని రైతులు కోరారని, ప్రతి చెరువుకూ తెలుగుగంగ నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లారావు, ఎంపీడీవో అరుణ, ఉప ఎంపీపీలు బట్టేపాటి మురళి మోహన్‌రెడ్డి, వానా పార్వతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

గూడూరు పట్టణ అభివృద్ధికి చర్యలు : ఎమ్మెల్యే పాశిం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

గూడూరు, జూలై 20: గూడూరు పట్టణాన్ని అభివృద్ధిపరిచేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ పరిధిలోని టీడీపీ నాయకులు, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో పట్టణంలో అభివృద్ధి పనులు కుంటుపడ్డాయన్నారు. ప్రధానంగా పట్టణ ప్రజలకు తాగునీరు అందించేందుకు, డ్రైనేజీ కాలువలను, సీసీ రోడ్లను అభివృద్ధిపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పలు వార్డులలో వెలగని వీధిదీపాలను గుర్తించి ఏర్పాటు చేయాలన్నారు. చెత్తాచెదారాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. కార్యక్రమంలో శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, నరసింహులు, ఇజ్రాయిల్‌కుమార్, వాటంబేడు శివకుమార్, రవీంద్రరెడ్డి, గురవయ్య, పరమేశ్వర్, మట్టం శ్రావణి, భారతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

సూళ్లూరుపేట, జూలై20: గురుకుల పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్డీవో చంద్రముని అన్నారు. శనివారం ఆయన అంబేడ్కర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులుండే గదులు, వంటచేసే ప్రాంతం, పరిసరాలను పరిశీలించారు. గురుకులం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని సిబ్బందితో కలిసి తొలగించారు. ఆర్డీవో మాట్లాడుతూ వారంలో రెండురోజులు పరిసరాల శుభ్రతపై దృష్టి పెట్టాలని ప్రిన్సిపాల్ గురుప్రసూనను ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ ఉన్నారు.

అఘాయిత్యాలకు పాల్పడితే కఠినంగా శిక్షించాలి

సూళ్లూరుపేట, జూలై 20: మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం సూళ్లూరుపేటలో ర్యాలీ నిర్వహించారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి యాచేంద్ర మాట్లాడుతూ గడిచిన నెల రోజుల్లో రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయని, ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తెచ్చి కఠిన శిక్షలు వేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్టాండు వద్ద మానవహారం నిర్వహించారు.

తహసీల్దార్‌కు వీడ్కోలు

సూళ్లూరుపేట, జూలై 20: సూళ్లూరుపేట తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ బదిలీపై గుంటూరుకు వెళ్లడంతో శనివారం ఆయనకు వీడ్కోలు సభ ఏర్పాటు చేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆర్డీవో చంద్రముని మాట్లాడుతూ ఆయన పనిచేసిన ఆరు నెలల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సేవలను అందించారన్నారు. అనంతరం తహసీల్దార్‌ను సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగప్రసాద్, తడ తహశీల్దార్ ఇక్బాల్, టీడీపీ నేత తిరుమూరు సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, అలవల శ్రీనివాసులు పాల్గొన్నారు.

'పేదలకు సామాజిక సేవలు అందిస్తాం'

నాయుడుపేట టౌన్, జూలై 20 : పేదలకు ఆరోగ్య, సామాజిక సేవలను అందిస్తామని నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ బాలాజీ రాజు అన్నారు. నాయుడుపేట సంజాయ్‌గాంధీ కాలనీలో శనివారం ఆ ప్రాంత ప్రజల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఏవైనా ఆరోగ్యసమస్యలున్నా, సంక్షేమం, అభివృద్ధి పథకాలలో, అవసరమైన సామాజిక సేవలను సంబంధిత అధికారులతో సంప్రదించి ఉచితంగా సేవలు అందిస్తామని తెలిపారు. ఈ నవజీవన్ సంస్థ సిబ్బంది ఎం.లక్ష్మి, కె.భారతీ, కె.చెంగమ్మ తదితరులు ఉన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ

దొరవారిసత్రం,జూలై20:ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్‌లో కచ్చితంగా హెల్మెట్ ధరించాలని నాయుడుపేట రూరల్ సీఐ జగన్మోన్‌రావు కోరారు. శనివారం ఆయన దొరవారిసత్రం మండల పరిధిలోని టోల్ ప్లాజా వద్ద ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఎస్‌ఐ తిరుమలరావులతో కలిసి ఆయన వాహనాల తనిఖీ చేసే క్రమంలో వందల సంఖ్యలో పారిశ్రామిక వాడల నుంచి కార్మికులు ద్విచక్ర వాహనాల్లో వస్తుండడం గమనించి వారందరిని నిలుపుదల చేశారు. వారికి హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించారు.

రాహు కేతు పూజల పేరుతో మోసం

భక్తులను దగా చేస్తున్న దొంగస్వామి ● ప్రైవేటు లాడ్జీలు కేంద్రంగా సాగుతున్న తతంగం

శ్రీకాళహస్తి, జూలై 20: పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ఓ బురిడీ స్వామి భక్తులను నిలువునా దగా చేస్తున్నాడు. గత మూడేళ్ల నుంచి ఆన్‌లైన్‌లో దోష పరిహార పూజలు చేస్తానని నమ్మిస్తూ భారీగా మోసాలకు పాల్పడుతూనే ఉన్నాడు. బాధితులు గగ్గోలు పెడుతూనే ఉన్నా ఇప్పటి వరకు అధికారులు కనీస చర్యలు చేపట్టలేదు. అడిగేవారే లేకపోవడంతో రాహుకేతు పూజల పేరుతో దొంగస్వామి తన మోసాలను కొనసాగిస్తూనే ఉన్నాడు. తాజాగా శుక్రవారం అనంతపురానికి చెందిన ఓ భక్తుడికి ఫోన్ చేసి దోషం పేరుతో భారీగా నగదు వసూలు చేసేందుకు విఫలయత్నం చేశాడు. అనంతపురానికి చెందిన నాగేంద్ర ఏప్రిల్ 4న శ్రీకాళహస్తికి విచ్చేశాడు. ముక్కంటి ఆలయంలో అర్చన విభాగంలో అటెండర్‌గా పనిచేసే ఓ ఉద్యోగికి సన్నిధివీధిలో ఉన్న లాడ్జీలో గదిని అద్దెకు తీసుకుని రాత్రి అక్కడే బస చేశాడు. ఉదయం శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతు సర్పదోష నివారణ పూజలు జరిపించుకుని ఇంటికి వెళ్లిపోయాడు. శుక్రవారం గోవిందశర్మ అనే పేరుతో ఓ వ్యక్తి నాగేంద్రకు ఫోన్ చేశాడు. ఫలాన తేదీన ముక్కంటి ఆలయంలో రాహుకేతు పూజలు జరిపించుకున్నారు కదా అని పరిచయం చేసుకున్నాడు. మీరు ఏ సమస్యపై రాహుకేతు పూజలు జరిపించుకున్నారంటూ విషయం రాబట్టాడు. వెంటనే ఫోన్‌పే ద్వారా 9063695327 నెంబరకు రూ.5,116 నగదు వేస్తే దోష పరిహారం కోసం పూజలు చేస్తానంటూ నమ్మించాడు. అప్పటికప్పుడే పూజ ప్రారంభం అవుతుందంటూ ఆలస్యం కాకుండా నగదు జమ చేయాలని నాగేంద్రను తొందరపెట్టాడు. అయితే తాను స్వయంగా శ్రీకాళహస్తికి వచ్చి నగదు చెల్లిస్తానని నాగేంద్ర చెప్పాడు. తాను ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రుల స్థాయివారితోనే మాట్లాడుతానని, నేరుగా కలిసేందుకు సమయం లేదంటూ నమ్మించే ప్రయత్నం చేశాడు. నాగేంద్ర శ్రీకాళహస్తిలోని తనకు పరిచయస్థులకు గోవిందశర్మ మాట్లాడిన వాయిస్ రికార్డును పంపాడు. నాగేంద్ర మిత్రుడు ఆరా తీయడంతో గోవిందశర్మ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసేశాడు. ఈవిషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

ఆగని బరితెగింపు

శ్రీకాళహస్తిలోని లాడ్జీల్లో బసచేసే వారి వివరాలను ఓ ఆగంతకుడు మూడు సంవత్సరాలుగా సేకరిస్తున్నాడు. భక్తులు బసచేసిన మూడు నెలల తరువాత వారికి ఫోన్లుచేస్తూ తేదీ, ఊరు, పేరు, సమయంతో సహా భక్తులతో మాట్లాడుతున్నాడు. వివరాలు పూర్తిగా చెబుతూ శ్రీకాళహస్తీశ్వరాలాయనికి చెందిన స్వామిగా వందలాది మందిని నమ్మించి మోసం చేస్తున్నాడు. చాలా మంది భక్తులు పలుమార్లు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి గతంలో గోవిందశర్మ మోసాలపై ఫిర్యాదు చేశారు. కానీ చర్యలు తీసుకోకపోవడంతో ఈ ఆగంతకుడు మరింతగా బరితెగిస్తున్నాడు.

ఏఎస్‌ఐకి ఎస్పీ ప్రశంస



తడ, జూలై 20: తడ పోలీస్‌స్టేషన్ ఏఎస్‌ఐ శ్రీకుమార్‌రెడ్డిని ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ప్రశంసిస్తూ రివార్డును అందజేశారు. గత మంగళవారం తడలో సతీష్‌కుమార్ అనే వ్యక్తిపై హత్యాయత్నం జరగడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని చెన్నైకు తరలించి చికిత్స అందించారు. ఆ సమయంలో బి నెగిటివ్ రక్తం సదరు గాయపడ్డ వ్యక్తికి అత్యవసరంగా ఎక్కించాల్సి వచ్చింది. ఆ సమయంలో అతడితోపాటు ఉన్న ఏఎస్‌ఐ శ్రీకుమార్‌రెడ్డి తన రక్తం కూడా బి నెగిటివ్ కావడంతో క్షణం ఆలస్యం చేయకుండా రక్తదానం చేసి ఆ వ్యక్తిని కాపాడారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఏఎస్‌ఐను తిరుపతికి పిలిపించి ఆయన చేసిన పనిని ప్రశంసిస్తూ రివార్డు అందజేశారు. అభినందిం చిన వారిలో ఎస్పీతోపాటు డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సూళ్లూరుపేట సీఐ మధుబాబు, ఎస్‌ఐ నరసింహరావు ఉన్నారు.

పుట్టాలమ్మకు ప్రత్యేక పూజలు



కోట, జూలై 20 : చెందోడు గ్రామదేవత పుట్టాలమ్మ ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం అమ్మవారు విశేష పూజలు అందుకున్నారు. అర్చకులు అమ్మవారి విగ్రహానికి పలు అభిషేకాలు చేసి విశేష అలంకరణలో ఉంచారు. మహిళా భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో వెంకటేశ్వరస్వామి కల్యాణం జరిగింది.

పంచాయతీ దుకాణాలు అర్హులకే ఇవ్వాలి

కోట, జూలై 20 : కోట పంచాయతీ దుకాణాలు అర్హులకే ఇవ్వాలని టీడీపీ ఎంపీటీసీలు దారా సురేష్, షేక్ షంషుద్దీన్, యానాటి నారాయణ డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడారు. కోట మేజర్ పంచాయతీలో వేలంపాటల ద్వారా తక్కువ ధరలకు దుకాణాలు దక్కించుకొని బినామీలు ద్వారా ఎక్కువ ధరలకు వేరే వ్యక్తులకు దుకాణాలు ఇస్తున్నారన్నారు. దీనిపై నిఘా ఉంచాలన్నారు. అదే విధంగా మండల పరిషత్‌లో నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టాలన్నారు.

జేఎన్‌టీయూఏ రిజిస్ట్రార్‌గా కమ్మపల్లివాసి

డక్కిలి, జూలై 20 : అనంతపురం జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌గా డక్కిలి మండలం కమ్మపల్లి గ్రామానికి చెందిన ప్రొఫెసర్ సంక్రాంతి కృష్ణయ్యను నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా కృష్ణయ్య రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించడం ఇది రెండో సారి. తమ గ్రామ వాసిని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌గా నియమించడం తమకు ఎంతో గర్వంగా వుందని గ్రామస్తులు తెలిపారు. కృష్ణయ్య విద్యాభ్యాసమంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే జరిగిందని గ్రామస్తులు తెలిపారు. కృష్ణయ్యను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఫోన్‌లో అభినందించారు.

పాము కాటుతో కూలీ మృతి



చిట్టమూరు, జులై 20: మండల పరిధిలోని గునపాడు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ వల్లిపేడు కుమార్(35) శనివారం పాముకాటుకు గురై మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు.. కుమార్ వరి పొలంలో పురుగు మందు పిచికారీ చేసేందుకు కూలీ పనికెళ్లాడు. పొలంలో దిగి స్ప్రే చేస్తుండగా పురుగు కుట్టిందని తోటి కూలీకి చెప్పాడు. కుమార్‌ను తీసుకొని తొలత గునపాటిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, మెరుగైన చికిత్స కోసం నాయుడుపేటకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు పొలం యజమాని తెలిపారు. మృతుడికి భార్య, తల్లిదండులు ఉన్నారు.

మేరీ వృద్ధాశ్రమానికి నిత్యావసరాల అందజేత

నాయుడుపేట, జూలై20: నాయుడుపేట సంజాయ్‌గాంధీ కాలనీలోని మేరీ వృద్ధాశ్రమానికి శనివారం స్థానిక బ్యాంక్ ఆఫ్ బరోడా ఉద్యోగస్తులు బియ్యం, పప్పు దినుసులు, నూనె, కాస్మోటిక్ తదితర నిత్యావసర సరుకులను అందజేశారు. బ్యాంక్ ఆఫ్ బరోడా 117 వార్షికోత్సవం సందర్భంగా వీటిని అందజేసినట్లు బ్యాంక్ మేనేజర్ వికాశ్ తెలిపారు. ఆశ్రమ నిర్వాహకులు జెన్నిసునీతను అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ జోష్న, బిజినెస్ అసోసియేట్స్ కిషోర్, రాజేశ్వరి ఉన్నారు.

నేడు గురు పౌర్ణమి పూజలు



గూడూరు, జూలై 20: గురు పౌర్ణమి సందర్భంగా స్థానిక సాయినగర్‌లోని షిరిడి సాయిబాబా ఆలయాన్ని విద్యుద్దీపాలంకరణతో ముస్తాబు చేశారు. ఈనెల 14వ తేదీ నుంచే స్వామివారికి భజనలు, సాయిసప్తాహం, హరతి పూజలను నిర్వహిస్తున్నారు. ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

నృసింహ స్వామి కల్యాణం

డక్కిలి, జూలై 20 : వెంబులూరు సమీప వెలుగోండల్లో వెలసిన యోగాలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం స్వామి కల్యాణం జరిగింది. అనంతరం స్వామి వారికి ఊంజల్ సేవ నిర్వహించి స్వామి అమ్మవార్లను సప్రంపై వుంచి ఊరేగించారు. ఈ కార్యక్రమాలకు ఆలయ ఉభయకర్తలుగా వెంకటగిరికి చెందిన ప్రముఖ చేనేత వస్త్ర వ్యాపారి దొంతు వెంకటేశ్వరావు, దొంతు గోపి, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్‌పర్సన్ దొంతు శారదలు వ్యవహరించారు. కాగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు.

నేడు ఐఐటీలో వార్షికోత్సవం

ఏర్పేడు, జూలై 20: ఏర్పేడు వద్ద ఉన్న తిరుపతి ఐఐటీలో ఆరవ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించనున్నారు. ముఖ్యఅతిథిగా కో ఫౌండర్ ఆఫ్ ఇన్ఫోసిస్ ఛైర్మన్ క్రిస్‌గోపాలకృష్ణ, అతిథులుగా జెస్‌డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్ హాజరుకానున్నట్లు ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఐఐటీలో కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు.